



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 364 | అమలాపురం | ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ | బుధవారం 4 సెప్టెంబర్ 2024 | పేజీలు : 12 | వెల : 2/-


## బెంగాల్‌లో దిశాలాంటి బిల్లు !



**కోల్‌కతా :** జగనే ఆదర్శం మమతకు నో ఆప్షన్.. దేశంలో రోజురోజుకూ మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతూనే ఉన్నాయి. నిత్యం ఏదో ఒక చోట లైంగికదాడులు జరుగుతూనే ఉన్నాయి. పట్టణాల నుంచి గ్రామాల వరకు మహిళలకు రక్షణ లేకుండాపోయింది. చిన్న పిల్లల నుంచి వృద్ధ మహిళలను సైతం వదలకుండా ఈ దారుణాలకు **మిగతా 2లో..**

## తోడేళ్లు కనిపిస్తే కాల్చేయండి.. !



**లక్నో :** యూపీలోని బహరాయిచ్ జిల్లాను తోడేళ్లు వణికిస్తోన్నాయి. తోడేళ్లు మనుషులపై దాడులు చేసి చంపేస్తున్నాయి. ఇప్పటికే 10 మందిని పొట్టన పెట్టుకున్న తోడేళ్లు 30 మందిని గాయపరిచాయి. అధికారులు తోడేళ్లను పట్టుకోవడానికి ఆపరేషన్ భేడియా చేపట్టారు. అయినప్పటికీ తోడేళ్ల దాడులు ఆగడం లేదు. అటవీ శాఖ అధికారులు **మిగతా 2లో..**



### ఇదీ బంగ్లా సారథి

## నిజ స్వరూపం!

**భారత్ పై కడుపులో ద్వేషం.. పైకి సందేశం..**

**ఢాకా :** ఆయనో ప్రతిష్ఠాత్మక నోబెల్ బహుమతి గ్రహీత. వయసు 84 ఏళ్లు.. సరే.. ఇంకా ఆరోగ్యంగానే ఉన్నారు అందరికీ సంతోషం. ఇలాంటి సమయంలో అనూహ్యంగా దేశాన్ని పాలించే అవకాశం దక్కింది. మంచికో **మిగతా 2లో..**

## బీజేపీతో పొత్తు లేదు



**జమ్మూకశ్మీర్ :** త్వరలో జరిగే జమ్మూకశ్మీర్ ఎన్నికలపై దేశవ్యాప్తంగా అందరి దృష్టి నెలకొంది. ముఖ్యంగా పదేళ్ల తర్వాత ఇక్కడ జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు కావడంతో మారిన పరిస్థితుల ప్రభావం వీటిపై ఏ మేరకు ఉంటుందనే అంశంపై ఎవరికీ క్లారిటీ రావడం లేదు. గతంలో బీజేపీతో పొత్తు పెట్టుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన పీడీపీ ఈసారి ఏం చేయబోతోందనే ఉత్కంఠ కూడా నెలకొంది. ఈ నేపథ్యంలో బీజేపీతో మరోసారి పొత్తు పెట్టుకునే అంశంపై వస్తున్న వార్తలకు పార్టీ అధ్యక్షురాలు మెహబూబా **మిగతా 2లో..**

## జెత్వానీకి అండగా షర్మిల !

**మరో పోరాటానికి రెడీ..!**



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

కడప స్టీల్ ప్లాంట్ కట్టించడం చేతకానీ మాజీ సీఎం జగన్, సజ్జన్ జిందాల్... ముంబై నటి కాదంబరీ జెత్వానీపై వేధింపులకు దిగడాన్ని పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల తీవ్రంగా తప్పుబట్టారు. కడప స్టీల్ ప్లాంట్ వైఎస్సార్ ఆశయమని ఆమె గుర్తుచేశారు. ఈ ప్లాంట్ పై ముఖ్యమంత్రులు ఎవరికీ చిత్తశుద్ధి లేదన్నారు. ఇవాళ కడప కలెక్టర్ ను కలిసి స్టీల్ ప్లాంట్ నిర్మాణంపై తక్షణ చర్యలు చేపట్టాలని **మిగతా 2లో..**

## గుండె తరుక్కుపోతోంది !

**పవన్, లోకేష్ ఎక్కడ ? ఆర్కే రోజా ఫైర్**



**తిరుపతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఏపీలో వైసీపీ ఓటమి పాలయ్యాక కనిపించకుండా పోయిన మాజీ మంత్రి ఆర్కే రోజా ఇవాళ ఎంట్రీ ఇచ్చారు. తాజాగా తిరుమల దర్శనం రోజు కనిపించిన ఆమె.. ఇవాళ మరోసారి బెజవాడ వరదలపై స్పందిస్తూ వీడియో విడుదల చేశారు. ఇందులో ఆమె వరదల నియంత్రణ, సహాయక చర్యల విషయంలో ప్రభుత్వం, మంత్రుల తీరుపై విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా డిప్యూటీ సీఎం **మిగతా 2లో..**



# ఎవర్నీ వదలను

## ఇది ఒక ప్రకృతి విపత్తు



ఇది ఒక ప్రకృతి విపత్తు. ప్రభుత్వం వచ్చిన మూడు నెలలకే ఈ విపత్తు దురదృష్టకరం బుడమేరును గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్లే ఇప్పటి ముప్పు. బుడమేరుకు సంబంధించిన నిర్వహణ **మిగతా 2లో..**

## మంత్రులైనా వేటు తప్పదు..!

## చంద్రబాబు తీవ్ర హెచ్చరికలు

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చాలా కూల్ గా కనిపిస్తున్న సీఎం చంద్రబాబు.. ఇవాళ మాత్రం ఆగ్రహంతో ఊగిపోయారు. ముఖ్యంగా తాను మూడు రోజులుగా విజయవాడ వరద ప్రాంతాల్లో బస చేసి మరీ పర్యటనలు చేస్తుంటే అధికారులు, మంత్రులు మాత్రం సాకులు చెప్పి తప్పించుకోవడంపై చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ నిర్వహించిన సమీక్షలో అధికారులు, మంత్రుల్ని ఆయన కడిగిపారేశారు. వరదల నేపథ్యంలో అధికారుల పనితీరుపై ఇప్పటికే అసంతృప్తిగా ఉన్న చంద్రబాబు.. ఇవాళ వారిపై మరింత సీరియస్ అయ్యారు. వ్యవస్థకు **మిగతా 2లో..**

## అందరూ స్పందించాలి




మంత్రి లోకేష్ పర్యవేక్షణలో విజయవాడలో ముమ్మరంగా కొనసాగుతున్న వరద సహాయ చర్యలు. వరద సహాయ చర్యల్లో భాగంగా మెరుగైన సేవల కోసం ప్రతీ వార్డుకు ఒక శాసనసభ్యుడికి బాధ్యతలు. ఇప్పటికే **మిగతా 2లో..**

## వరద బాధితులకు జగన్ భారీ సాయం



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** కృష్ణా నదికి భారీ వరదలతో విజయవాడలో తలెత్తిన పరిస్థితిని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ సమీక్షించారు. అందుబాటులో ఉన్న పార్టీ సీనియర్ నాయకులు, ఎన్టీఆర్ జిల్లా పార్టీ నాయకులతో ఆయన పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశమయ్యారు. వరద ముంచెత్తిన ప్రాంతాల్లో ప్రభుత్వం ఎలాంటి సహాయ కార్యక్రమాలు చేపట్టడం లేదని, లక్షలాది మంది కనీసం ఆహారం, మంచినీరు కూడా దొరక్క నానా ఇబ్బంది పడుతున్నారని సమావేశంలో పలువురు నాయకులు వెల్లడించారు. కేవలం ప్రచార ఆర్భాటం తప్ప, వాస్తవంగా **మిగతా 2లో..**

## జగన్‌పై నాగబాబు సంధించిన వ్యంగ్యాస్త్రాలు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** కృష్ణా నది, బుడమేరు వరదలకు తోడు భారీ వర్షాలతో విజయవాడతోపాటు గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని కృష్ణానదీ పరీవాహక ప్రాంతంలో దాదాపు 40 గ్రామాలు వరద నీటిలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పెద్ద ఎత్తున సహాయ కార్యక్రమాలు జరుగుతున్నాయి. జాతీయ విపత్తు దళం (ఎన్డీఆర్ఎఫ్) నుంచి పెద్ద ఎత్తున బోట్లు, సహాయక సామగ్రి, సిబ్బంది ఇప్పటికే చేరుకున్నారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ దళాలతోపాటు ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా వరద బాధిత ప్రభావిత ప్రాంతాల్లోనే మకాం వేసింది. ఈ నేపథ్యంలో తాజాగా విజయవాడలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన మాజీ సీఎం వైఎస్ జగన్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డ సంగతి తెలిసిందే. దీన్ని మానవ వైఫల్యంగా ఆయన పేర్కొన్నారు. మానవ తప్పిదాల వల్లే వరద నియంత్రణ చర్యల్లో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ఈ **మిగతా 2లో..**

## జిల్లాలకూ హైడ్రా !



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏ ముహూర్తాన హైదరాబాద్‌లో హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ మానిటరింగ్ అథారిటీ (హైడ్రా) మొదలైందో కానీ.. దానికి వీర హారతులు పడుతున్నారు. ప్రజల స్వచ్ఛందంగా కదిలి తమ ప్రాంతంలోని ఆక్రమణల గురించి ఫిర్యాదులు చేస్తున్నారు. హైడ్రా.. మా గల్లీకి రా.. అని బొట్టుపెట్టి మరీ పిలుస్తున్నారు. కాగా, హైడ్రా అంటేనే ఇప్పుడు హైదరాబాద్ లో ఆక్రమణదారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. నోటీసుల్లేవ్.. గీటీసుల్లేవ్.. నేరుగా కూల్చివేతలే అంటోంది ఆ సంస్థ. వర్షాలు-వరదలతో కాస్త నెమ్మదించింది కానీ.. లేదంటే ఇప్పుడు హైడ్రా దడదడలాడించేసేది. అయితే, ఈ వర్షాలు ఒకింత **మిగతా 2లో..**



## పిఠాపురం నుంచి భారీ వరద సాయం

**పిఠాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** కనీ వినీ ఎరగని వరదలు వచ్చి పడ్డాయి. దాంతో బెజవాడ జల ప్రళయాన్ని ఎదుర్కొంది. ఒక్క రాత్రికే జీవితాలు జాతకాలు మారిపోయాయి. వారికి ఎంత సాయం ఎవరు చేసినా సరిపోదు, ఇదిలా ఉంటే ఒక వైపు రాజకీయ పార్టీల నాయకులు మరో వైపు సినీ రంగానికి చెందిన ప్రముఖులు ఇలా వివిధ రంగాలకు చెందిన వారు తమకు తోచిన తీరున సాయం చేస్తున్నారు ఈ నేపథ్యంలో పిఠాపురం నుంచి భారీ వరద సాయం అందింది. పిఠాపురం అంటనే ఇపుడు ఏపీ రాజకీయాల్లో పొలిటికల్ వైబ్రేషన్స్ వస్తున్న నేపథ్యం ఉంది. పిఠాపురం ఎమ్మెల్యే తాలూకా అని ఏపీ అంతా తిరిగి జనసైనికులు పూనకాలు తెచ్చుకుంటున్న పరిస్థితి కూడా అంతా చూస్తున్నారు. ఇదిలా ఉంటే పవన్ కళ్యాణ్ భారీ వరదలు వచ్చిన నేపథ్యంలో ఎక్కడా కనిపించడం లేదు అన్న వార్తలు ఒక వైపు వస్తూంటే ఆయన ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నుంచి పెద్ద ఎత్తున సాయం వచ్చి పడింది. వరద సాయం కేరాఫ్ **మిగతా 2లో..**

(మొదటిపేజీ తరువాయి)

## నిజ స్వరూపం!

చెడుకో దీనిని సద్వినియోగం చేసుకుంటూ.. పెద్దన్నలాంటి పొరుగు దేశంతో సత్సంబంధాలు ఏర్పరచుకుంటే పరస్పరం బాగుంటుంది. కానీ, ఆయన అలాంటివాడు కాదు. నిలువెల్లా ద్వేషం నింపుకొన్న వాడు. అందుకనే తనలాంటి వారిని చేరదీస్తున్నాడు. ఇదంతా బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మొహమ్మద యూనస్ గురించి. ఇదిగో ఇదే సాక్ష్యం సరిగ్గా నెల కిందట కూడా మొహమ్మద్ యూనస్ జీవించి ఉన్నట్లు ఎవరికీ తెలియదు. అనూహ్యంగా బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ప్రభుత్వం పడిపోవడంతో ఫ్రాన్స్ లో ఉన్న యూనస్ ను పిలిచి మరీ ప్రభుత్వ అధినేతను చేశారు. అయితే, ఈ అవకాశం దక్కే సమయంలోనే ఆయన భారత్ పై తీవ్ర విమర్శలు చేశారు. తమ దేశ అంతర్గత వ్యవహారాల్లో భారత్ జోక్యం చేసుకుంటోందంటూ లేనిపోని ఆరోపణలకు దిగారు. ఇక ప్రభుత్వ అధినేత అయ్యాక కూడా ఈ ధోరణి మారలేదు. భారత్ తో ఎప్పుడు ఘర్షణకు దిగుదామా? అని ఆలోచిస్తున్నట్లుంది. భారత్ లో ఆశ్రయం పొందుతున్న బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాను అప్పగించాలని తరచూ డిమాండ్లు చేస్తున్నారు. తాజాగా యూనస్ అసలు స్వరూపం బయటపడింది. మోమునుల్ హక్.. బంగ్లాదేశ్ కు చెందిన అతివాద సంస్థ హెఫాజత్-ఎ-ఇస్లాం నాయకుడు. భారత్ పై విషం కక్కే ఇతడితో యూనుస్ సమావేశం అయ్యారు. రెచ్చగొట్టేలా ప్రసంగిస్తూ భారత్ ను ద్వేషించే మోమునుల్ తో ఏకంగా యూనస్ ఏకంగా బంగ్లాదేశ్ లో ఎన్నికల గురించి చర్చించడం గమనార్హం. జైలు నుంచి బయటకు తెచ్చి.. మోమునుల్ హక్.. హింస సహా అతివాద చేష్టలతో అతడిని షేక్ హసీనా సర్కారు జైలులో వేసింది. అయితే, హసీనా దిగిపోయాక వచ్చిన యూనస్ ప్రభుత్వం మోమునుల్ ను విడుదల చేసింది. ఇప్పుడు అతడితో మరికొందరు భారత వ్యతిరేకులతోనూ యూనుస్ భేటీ అయ్యారు. దేశంలో ఎన్నికల సంస్కరణలు, తాజాగా ఎన్నికల నిర్వహణను చర్చించారని సమాచారం. ఇకపోతే.. బంగ్లాదేశ్ లో మూడో పెద్ద పార్టీ జమాతే ఇస్లామీ. పూర్తి మతతత్వ పార్టీ. దీనినీ హసీనా సర్కారు బ్యాన్ చేసింది. యూనస్ సర్కారు ఆ నిషేధాన్ని ఎత్తివేసింది. దీన్నిబట్టే భారత్ పై యూనస్ వైఖరి ఏమిటో తెలిసిపోతోంది. పైకి మాత్రం జమాతే ఇస్లామీ అధినేత షఫీకుర్ రహమాన్ భారత్ తో స్నేహం కోరుకుంటున్నామని చెప్పాడు. అతలోనే సంబంధాల పేరిట తమ దేశ అంతర్గత అంశాల్లో జోక్యం చేసుకోవద్దని భారత్ ను హెచ్చరించాడు. దీంతోపాటు హసీనాను ఎప్పుడు అప్పగిస్తున్నారో చెప్పాలంటూ ఇప్పటికే భారత్ ను బంగ్లాదేశ్ డిమాండ్ చేస్తోంది.

## బీజేపీతో పొత్తు లేదు

ముఫ్తీ ఇవాళ క్లారిటీ ఇచ్చారు. జమ్మూ కాశ్మీర్ ఎన్నికల్లో బీజేపీతో తన పార్టీ పీడీపీ ఎలాంటి పొత్తూ పెట్టుకోబోదని అధినేత్రి మెహబూబా ముఫ్తీ తేల్చిచెప్పేశారు. అలాగే ఎన్నికల తర్వాత కూడా బీజేపీతో ఎలాంటి అవగాహన ఉండదన్నారు. అటు జమ్మూ కాశ్మీర్ లో ఏర్పాటయ్యే తదుపరి ప్రభుత్వంలో మాత్రం తన పార్టీ పీడీపీ పాత్ర కచ్చితంగా ఉంటుందని ముఫ్తీ వెల్లడించారు. ఇప్పటికే కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ తో జట్టు కట్టేందుకు ససేమిరా అన్న ముఫ్తీ.. ఇప్పుడు బీజేపీతోనూ వెళ్లకుండా ఒంటరిపోరుకే మొగ్గు చూపుతున్నారు. మరోవైపు స్థానిక పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్ పై ముఫ్తీ విమర్శలు ఎక్కుపెట్టారు. 1947 నుంచీ ఆ పార్టీ అధికారమే లక్ష్యంగా, మంత్రి పదవుల సాధనే లక్ష్యంగా పొత్తులు పెట్టుకుందని ముఫ్తీ విమర్శలు గుప్పించారు. తమ పార్టీ మాత్రం అజెండా ఆధారంగానే ఎన్నికల్లో పోటీ చేస్తుందని, అందుకే వచ్చే ప్రభుత్వంలో తమ పాత్ర కచ్చితంగా ఉంటుందని వెల్లడించారు. 2002లో కేవలం 16 మంది ఎమ్మెల్యేలు ఉన్నా ప్రభుత్వ ఏర్పాటు చేశామని, ఈసారి కూడా దైవానుగ్రహం ఉంటే ప్రభుత్వంలో భాగస్వాములు అవుతామన్నారు.

## జెత్వానీకి అండగా షర్మిల !

ఆమె వినతిపత్రం ఇచ్చారు. జిందాల్ కంపెనీ కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణంలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని షర్మిల ఆరోపించారు. పైగా పదే పదే తాడేపల్లి ప్యాలెస్ లో సజ్జన్ జిందాల్ కలుస్తుంటే కడప స్టీల్ వేగవంతం చేస్తున్నారు అనుకున్నారన్నారు. కానీ ఒక మహిళా కాదంబరి విషయం బయట పడే సరికి ఇందుకా.. అని ఆశ్చర్య పోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఒక మహిళను కట్టడి చేసేందుకు స్కీమ్ లు వేశారని అర్థం అయిందన్నారు. ఇది మామూలు మాస్టర్ ప్లాన్ కాదన్నారు. ఆడదాన్ని ఒక్క దాన్ని చేసి తొక్కాలని చూశారని షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. జె అండ్ జె ఇద్దరు కలిసి బుర్రలు పెట్టి జె స్వేర్ గా కార్యాచరణ చేశారని వైఎస్ షర్మిల ఆరోపించారు. మీ బుర్రలు కడప స్టీల్ మీద పెట్టి ఉంటే ప్రాజెక్ట్ ఎప్పుడో పూర్తి అయ్యేదన్నారు. జగన్, తానూ మంచి దోస్త్ లు అని సజ్జన్ జిందాల్ గతంలోనే చెప్పారని షర్మిల గుర్తుచేశారు. ముంబై నటి కాదంబరి జెత్వానీ ఒక డాక్టర్ అని, ఆమె ఒక నటి అని, ఆమెది గొప్ప కుటుంబమని షర్మిల తెలిపారు. ఆమె ఒక కేసు పెడితే తొక్కాలని చూశారని ఆరోపించారు. ?నిజంగా కాదంబరి మోసం చేయాలని చూస్తే జిందాల్ ఒక 50నో 100 కోట్లు ఇచ్చి సెటిల్మెంట్ చేసుకోనే వాడు కదా అన్నారు. ఆమె న్యాయం కావాలని నిలబడిందని, అందుకే కట్టడి చేసేందుకు ఐపీఎస్ లను ఉపయోగించారని జగన్ పై ఆరోపణలు గుప్పించారు. ఇది దారుణ చర్యని, నన్నే కలిసి మద్దతు కావాలని అడిగితే నేను పోరాటం చేస్తానని కాదంబరికి షర్మిల హామీ ఇచ్చారు. సజ్జన్ జిందాల్ కోసం జగన్ ఇంత దారుణంగా దిగజారుతాడా అని నిలదీశారు. తనకు ఇద్దరు ఆడబిడ్డలు ఉన్నారని జగన్ చెప్పాడని, కేవలం ఫోర్జరీ సంతకం కోసం ఇంతమంది ఉన్నతాధికారులు ఆమె వెనక పడతారా అని ప్రశ్నించారు. దీని మీద విచారణ వేగంగా జరగాలన్నారు. ?జగన్ కూడా సమాధానం చెప్పాలన్నారు.

## గుండె తరుక్కుపోతోంది !

పవన్ కళ్యాణ్ ఎక్కడని ఆమె ప్రశ్నించారు. విజయవాడలో ప్రజల కష్టాలను చూసి గుండె తరుక్కుపోతుందని వైసీపీ నేత ఆర్కే రోజా తెలిపారు. చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు వరదల్లో చిక్కుకుపోయి అవస్థలు పడుతున్నారని ఆరోపించారు. వారి కష్టాలు వర్ణనాతీతమని, వారి మాటలు విటుంటే నాలుగురోజుల నుండి వాళ్లు ఎంత నరకం అనుభవించారో అర్థమవుతుందన్నారు. ప్రజలు ఇన్ని కష్టాలు పడటానికి, ఇంత మంది ప్రాణాలు పోవడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యమే కారణమని విమర్శించారు. మంత్రులు విహార యాత్రలకు వెళ్లి...ప్రజలను వరదల్లో ముంచేశారని రోజా ఆరోపించారు. ఇదేదో విమర్శించడానికి చెప్తున్న మాట కాదని, ఏ టీవీ చూసినా, టీడీపీ చానళ్లు చూసినా ప్రజలు ఎంత నరక యాతన అనుభవిస్తున్నారో తెలుస్తుందన్నారు.జనాన్ని మూడు రోజుల పాటు ఎలా గాలికొదిలేశారో వాళ్ల మాటల్లోనే అర్థమవుతుందన్నారు. విజయవాడ మునిగిపోతుంటే ఈ ప్రభుత్వం ఐదురోజులైన కనీసం ఆహారం కూడా అందించడంలో విఫలం కావడం దారుణమన్నారు. చంద్రబాబు ఇంటికి మూడు కిలోమీటర్ల దూరంలోనే ఇంత పెద్ద విపత్తు వచ్చినా కనీసం ప్రజలను ఆదుకోలేకపోయారంటే, ఇది ముమ్మాటికీ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఫల్యమని రోజా ఆరోపించారు. కనీసం గంట ముందు అప్రమత్తం చేసినా...విజయవాడ నగరంలోని ప్రజలు ముంపు బారిన పడేవారు కాదన్నారు. నాలుగు రోజుల పాటు కరెంట్ లేకుండా, నీళ్లు లేకుండా, ఆహారం లేకుండా కష్టాలు పడ్డారంటే ఇంతకంటే ఘోరమైన వైఫల్యం మరొకటి ఉండదన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులకు వీకెండ్ విహార యాత్రలకు ప్లాన్ చేసుకుంటున్నారు కానీ, ప్రజల కష్టాల కోసం ఆలోచించడం లేదని రోజా విమర్శించారు. ఈనెల 29,30 వ తేదీల్లో సీఎం నుండి మంత్రుల వరకు అందరూ వీకెండ్ విహార యాత్రలకు ప్లాన్ చేసుకున్నారని, 28 వ తేదీనాడే వాతావరణ శాఖ భారీ వర్షాలు పడతాయి అయినా సమాచారం ఇచ్చినా కనీసం సీఎం చంద్రబాబు కానీ హెూంమంత్రి కానీ, పంచాయతీరాజ్ మంత్రి కానీ, రెవెన్యూ మంత్రికానీ, మున్సిపల్ శాఖ మంత్రి కానీ, ఇరిగేషన్ మంత్రి కానీ, ఒక్కరంటే ఒక్కరు కూడా ఎలాంటి సమీక్ష చేయలేదన్నారు. జగనన్న ప్రభుత్వం లో ఉన్నప్పుడు వర్షాలు, వరదలు, తుఫాన్లు వస్తాయన్న సమాచారం ఉంటే..ముందుగానే సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలను అప్రమత్తం చేసే వాళ్లమని రోజా గుర్తుచేసుకున్నారు. పునరావాస కేంద్రాల్లో ప్రజలకు ఆహారం, పాలు, మంచినీళ్లు అందించేవాళ్లమన్నారు. వరద, తుఫాన్ బాధితులకు వాళ్ల ఇళ్లకు కూడా ఆహారం, నిత్యవసరాలు పంపిణీ చేసేవాళ్లమని, జగనన్న నిరంతరం అధికారులతో సమీక్షలు జరిపి, ఆయన చుట్టూ అధికారులను తిప్పుకోకుండా ప్రజలకు ముందు సహాయ చర్యలు అందేలా చేసేవారని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖమంత్రి పవన్ కళ్యాణ్ ఐదు రోజులైనా ఇంకా విజయవాడ వెళ్లలేదని, కనీసం వరదలపై ఆయన శాఖ అధికారులతోను, సహాయ చర్యలపైనా సమీక్ష చేయలేదన్నారు. ఇలా మంత్రులు, ముఖ్యమంత్రి అందరూ జనాన్ని ఎలాంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకుండా గాలికివదిలేశారని రోజా విమర్శించారు.

## బెంగాల్‌లో దిశాలాంటి బిల్లు !

పాల్పడుతున్నారు. తమ కామంతో ఆడవారిని ప్రాణాలు కోల్పోయేలా చేస్తున్నారు. గతంలో ఓ నిర్భయ, ఓ దిశ, ఓ అభయ ఘటనలు చూశాం. అవి ఇంకా మరువక ముందే ఇటీవల కోల్‌కతాలోని మెడికోపై లైంగికదాడి జరిగింది. ఈ ఘటన సైతం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. కోల్‌కతాలోని ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో గత నెల 9న జూనియర్ డాక్టర్‌పై ఈ దారుణం జరిగింది. దీనిపై రోజురోజుకూ దేశవ్యాప్తంగా నిరసనలు పెల్లుబికాయి. ఐఎంఏ డాక్టర్లు, మెడికోలు తమ ప్రదర్శనలతో హెూరెత్తించారు. దేశంలో సరైన చట్టాలు.. కఠిన శిక్షలు లేకపోవడం వల్లే మృగాళ్లు ఇలా రెచ్చిపోతున్నారని చాలా వరకు మహిళలు అభిప్రాయం వెల్లడించారు. ఈ ఘటనలో మాజీ ప్రిన్సిపల్ డాక్టర్ సందీప్ ఘోష్ అరెస్ట్ చేశారు. అయినప్పటికీ ఆ వేడి ఇంకా చల్లారలేదు. అయితే.. మరోసారి ఈ ఘటనలు వెలుగుచూడకూడదని బెంగాల్ ప్రభుత్వం కఠిన చట్టం తీసుకొచ్చింది. ఈ మేరకు సంచలన నిర్ణయాలు తీసుకుంది. గతంలో ఏపీలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హయాంలో అమల్లోకి తెచ్చిన దిశ తరహా బిల్లును ప్రవేశపెట్టింది. కొద్దిసేపటి క్రితమే అక్కడి అసెంబ్లీలో ఆ బిల్లు ఆమోదం పొందింది. ఈ బిల్లు ప్రకారం.. లైంగికదాడి ఘటనల్లో దోషిగా తేలిన వారికి మరణ శిక్ష విధించనున్నారు. మహిళలపై లైంగిక దాడికి పాల్పడినా.. మహిళలను హత్య చేసిన ఘటన జరిగిన పది రోజుల్లోనే మరణశిక్ష అమలయ్యేలా ఈ బిల్లును రూపొందించారు. పెరోల్‌కు సైతం అవకాశం లేకుండా జీవిత ఖైదును విధించే వెసులుబాటు తెచ్చారు. ఈ బిల్లుకు అపరాజిత విమెన్ అండ్ చైల్డ్ (పశ్చిమ బెంగాల్ క్రిమినల్ చట్టాల సవరణ) 2024 అని నామకరణం చేశారు. ఈ ఉదయం ముఖ్యమంత్రి మమత బెనర్జీ ఈ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టగా.. ఆ వెంటనే అందరూ ఆమోదం తెలిపారు. అలాగే.. భారతీయ న్యాయ్ సంహిత 2023, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 2023, పిల్లలపై లైంగిక నేరాల నిరోధక చట్టం 2012లోని పలు సెక్షన్లకు కూడా మార్పులను సూచించారు.

## తోడేళ్లు కనిపిస్తే కాల్చేయండి.. !

ఇప్పటి వరకు నాలుగు తోడేళ్లను పట్టుకున్నారు. మరో రెండు తోడేళ్ల కోసం సెర్చ్ కొనసాగిస్తున్నారు. సోమవారం కూడా చిన్నారి దాడి చేసిన తోడేలు తీవ్రంగా గాయపరిచింది. తోడేళ్లు పిల్లలపై దాడులు చేస్తుండడంతో యూపీ సర్కార్ సీరియస్ అయింది. తోడేళ్లు కనిపిస్తే కాల్చిపడేయాలని ఆదేశాలు జారీ చేసింది. తోడేళ్లను పట్టుకోవడం కష్టం కావడంతో సీఎం యోగిఆదిత్యనాథ్ ఈ ఆదేశాలు చేసినట్లు చెబుతున్నారు. తోడేళ్లను పట్టుకోవడం కుదరని పక్షంలో వాటిని కాల్చేయాలని స్పష్టం చేశారు. అది చివరి అవకాశంగా మాత్రమే పరిగణించాలని చెప్పినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. అయితే సాధారణంగా తోడేళ్లు మనుషులపై దాడులు చేయవని నిపుణులు చెబుతున్నారు. అయితే మనిషి రుచి మరిగిన తోడేళు ఈ దాడులు చేస్తున్నట్లు వారు వాదిస్తున్నారు. తోడేళ్లు గుంపులుగా దాడులు చేసిన ఘటనలు ఎక్కడ లేవన్నారు. ఒక వేళ తోడేళ్లు గుంపుగా దాడి చేస్తే.. మనిషి మృతదేహాన్ని మొత్తం పీక్కుతింటాయని పేర్కొన్నారు. కానీ తోడేళ్ల దాడిలో చనిపోయిన వారి మృతదేహం ఒక చోట మాత్రమే తోడేలు తిన్న అనవాళ్లు కనిపిస్తున్నాయన్నారు. ఖఒక తోడేలు మాత్రమే దాడి చేస్తున్నట్లు అంచనా వేస్తున్నారు. మృతదేహంలోని 4 నుంచి 5 కిలోల మాంసమే తింటున్నట్లు చెబుతున్నారు. సాధారణంగా తోడేళ్లు చిన్న చిన్న జంతువులను వేటాడి తింటాయి. కానీ మనుషులపై మీద దాడి చేయడంపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## ఎవర్నీ వదలను

పక్షవాతం వచ్చిందని, అన్నీ సరిచేస్తానంటూ అధికారుల్ని హెచ్చరించారు. విపత్తు నిర్వహణలో విఫలమైతే మంత్రులపైనా వేటు తప్పదంటూ సీరియస్ వార్నింగ్ ఇచ్చేశారు. వరద సహాయక చర్యల్లో మంత్రులు కనిపించకపోవడంపై విమర్శలు వస్తున్న నేపథ్యంలో చంద్రబాబు హెచ్చరికలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఏపీలో ఇళ్లు కట్టుకునేవారికి మరో వరం ప్రకటించిన చంద్రబాబు బెజవాడ వరద సహాయక చర్యల్లో వైసీపీ అనుకూల అధికారులు అలసత్వం వహిస్తున్నారంటూ ఇప్పటికే మంత్రులు సీఎం చంద్రబాబు దృష్టికి తెచ్చారు. ముఖ్యంగా వీఆర్ లో ఉంచిన అధికారుల్ని వరద సహాయక చర్యలకు పంపించడం వల్లే బాధితులకు ఆహార సరఫరా ఆలస్యమైందన్న ఆరోపణలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. క్లిష్ట పరిస్థితుల్లో వివాదాస్పద అధికారులకు బాధ్యతలు అప్పగించడం మంచి ఉద్దేశంతో జరిగిందా? లేక ఓవర్ లుక్‌లో అయిందా? అనేది పరిశీలిస్తున్నామని తెలిపారు. ఏ రకంగా బాధ్యతలు అప్పగించినా పని చేయాలనే మానవత్వం సదరు అధికారులకు ఉండదా? అని ప్రశ్నించారు. ఇవాళ జక్కంపూడిలో విధులు సరిగ్గా నిర్వహించని ఓ అధికారిని సస్పెండ్ చేసినట్లు చంద్రబాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వర్షాలు, వరదలతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ ను వరదలు ముంచెత్తాయి. విజయవాడలోని అనేక కాలనీలు నీట మునిగాయి. దీంతో విజయవాడ వరద బాధితులకు సహాయం అందించడానికి రంగంలోకి దిగిన అధికార యంత్రాంగం ఒక వైపు బోట్లు, మరొకవైపు హెలికాప్టర్లు, ఇంకోవైపు డ్రోన్ల సహాయంతో నిరంతరం వారికి కావలసిన ఆహారాన్ని, తాగునీటిని, మందులను సరఫరా చేస్తోంది. ముంపుకు గురైన ప్రాంతాలలో ప్రజలను పునరావస కేంద్రాలకు తరలించి సహాయ కార్యక్రమాలను అధికారులు, మంత్రులు పర్యవేక్షిస్తున్నారు. ఇక ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్, కొల్లు రవీంద్ర, వంగలపూడి అనిత తదితర మంత్రులతో పాటు ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రజలకు సహాయ కార్యక్రమాలలో నిమగ్నమయ్యారు. ఇదిలా ఉంటే ఏపీలో వరదలలో చిక్కుకున్న వారికి ఎలాంటి సహాయం అందడం లేదని కనీసం మంచినీళ్లు కూడా లేక ఇబ్బంది పడుతున్న వారు ఎంతోమంది ఎన్నో కాలనీలలో చిక్కుకున్న వారు ఉన్నారని వైసీపీ నేతలు, కార్యకర్తలు చంద్రబాబు ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా హెరిటేజ్ పాల ప్యాకెట్ 350 రూపాయలకు అమ్ముతున్నారని ఒక వీడియోను సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. హెరిటేజ్ పాల ప్యాకెట్ 350 రూపాయలకు అమ్మి సంపద సృష్టిస్తున్న చంద్రబాబు అంటూ చంద్రబాబును టార్గెట్ చేస్తున్నారు.దీంతో తెలుగుదేశం పార్టీ అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా వైసీపీకి ఘాటుగా కౌంటర్ ఇస్తున్నారు. జనం సొమ్ము తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చొని ఎగ్ పఫ్ లలా మేసేసిన దొంగ జగన్ బ్యాచ్ వరద బాధితుల సహాయం పై విష ప్రచారం చేస్తుందని సోషల్ మీడియా వేదికగా నిప్పులు చెరుగుతున్నారు.

విడివిడి అన్నారు.. కలివిడిగా సాగారు.. బాబు ఎఫెక్ట్!

వారంతా.. టికెట్లు దక్కని నాయకులు. పోనీ.. నామినేటెడ్ పదవులు అయినా.. దక్కుతాయో లేదో అన్న సందిగంలో ఉన్న నాయకులు. అంతేకాదు.. ఎన్నికల సమయంలో తాము చేసిన త్యాగాలకు.. ఇప్పటి వరకు ఎలాంటి ఫలితం కనిపించడం లేదని కూడా అంటున్న నాయకులు. దీంతో వారంతా బుంగమూతి పెట్టుకుని.. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. మరికొం దరు బాహాటంగానే అధినేతపై చిందులు తొక్కుతున్నారు. పార్టీ తరఫున కూడా పెద్దగా యాక్టివ్‌గా ఉండడం లేదు. దీంతో ఇలాంటి వారంతా.. పార్టీకి షాకిస్తారని ప్రతి ఒక్కరూ భావించారు. అంచనాలు కూడా వేసుకున్నారు. కానీ, ఇప్పుడు చంద్రబాబు ఎఫెక్ట్‌తో అంతా కలిసిపోయారు. ఆయన చెప్పినట్టే విన్నారు. ఆయన చూపినట్టే చేశారు. వారే.. టీడీ పీ సీనియర్ నాయకులు. ఎన్నికల సమయంలో టికెట్లు త్యాగం చేసిన వారు కొందరు. మరికొందరు.. పోటీలో ఉంటామని అనుకుని ఏర్పాట్లు చేసుకుని చివరకు టికెట్లు దక్కక వెనక్కి తగ్గిన వారు. ఇలా.. మొత్తంగా టీడీపీలో చాలా మంది నాయకులు ఉన్నారు. వీరంతా కూడా.. చంద్రబాబు తమకు న్యాయం చేస్తారని.. నామినేటెడ్ పదవులు ఇస్తారని ఆశించారు. వీరిలో దేవినేని ఉమా మహేశ్వరరావు, కొనకళ్ల నారాయణ, బుద్దా వెంకన్న వంటివిజయవాడ, కృష్ణాజిల్లాకు చెందిన నాయకులు ఉన్నారు. అయితే.. ఇప్పటి వరకు కూడా చంద్రబాబు నామినేటెడ్ వ్యవహారాన్ని తేల్చడం లేదు. దీంతో వారంతా.. కొన్నాళ్లు వేచి చూసి.. తర్వాత నియోజకవర్గాలకు, పార్టీ కార్యకర్తలకు కూడా దూరంగా ఉంటున్నారు. అయితే.. తాజాగా విజయవాడను పోటెత్తిన వరద కారణంగా.. చంద్రబాబు ఒకే ఒక్క పిలుపు ఇచ్చారు. నాయకులు, కార్యకర్తలు అందరూ.. వరద బాధితులకు సాయం చేయాలని పేర్కొన్నారు. ఎక్కడికక్కడ స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలతో కలిసి వరద బాధితులను ఆదుకునేందుకు చేతులు కలిపారు.

## ఇది ఒక ప్రకృతి విపత్తు

పనులను గత ప్రభుత్వం చేయలేదు. అన్ని చోట్ల పడ్డ వానలు మనకు ముంపులా వచ్చాయి. గత ప్రభుత్వం ఔట్ లెట్స్ మీద దృష్టి పెట్టలేకపోయింది. వరద తగ్గగానే ఫ్లడ్ కెనాల్స్ ఎలా ఏర్పాటు చేయాలని చర్చిస్తాం. వరద బాధితుల కోసం 262 ప్రత్యేక టీమ్ లు ఏర్పాటు చేశాం. 176 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అందరం సహాయ కార్యక్రమాలలో పని చేస్తున్నాం. 72 గంటలుగా నిద్ర కూడా లేకుండా అధికారులు అందరూ పని చేస్తున్నారు. విపత్తు తలెత్తగానే ప్రభుత్వం సత్వరమే స్పందించి ఎఫెక్టివ్‌గా పని చేసింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలకు, రెస్క్యూ ఆపరేషన్స్ కి నా పర్యటన ఆటంకం కారాదు. ఇప్పటి వరకు 12 మంది చనిపోయారు. వారి కుటుంబాలకు నా ప్రగాఢ సంతాపం. ముఖ్యమంత్రి సహాయ నిధికి నా వంతుగా రూ.కోటి విరాళం అందిస్తున్నాను. ప్రజలు సహాయం కోసం 112, 1070, 18004250101 ఫోన్ చేయవచ్చు

## అందరూ స్పందించాలి

వార్డులు వారీగా సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న సీనియర్ ఐఏఎస్ అధికారులు. వరద బాధితుల కోసం రాష్ట్రవ్యాప్తంగా దాతల నుంచి విరాళాలు, మంత్రి లోకేష్‌కు చెక్కులు అందజేత. మంగళగిరి నియోజకవర్గంకు చెందిన కళ్లం రాజశేఖర్ రెడ్డి రూ.10 లక్షలు, కొమ్మారెడ్డి కిరణ్ రూ.10 లక్షలు విరాళం. వీరితో పాటు ఏ.వీ రమణారెడ్డి రూ. 7 లక్షలు, ఒంగోలుకు చెందిన మేదరమెట్ల సుబ్బయ్య రూ. లక్ష, ఆలూరు కొండలరావ్ రూ.50 వేలు, ఆలూరి ఝాన్సీలక్ష్మి రూ.50 వేలు చొప్పున విరాళం అందజేత. వాంబే కాలనీ, అజిత్ సింగ్ నగర్, జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీ, న్యూ రాజీవ్ నగర్ ప్రాంతాల్లో ఉదయం నుంచి హెలీకాప్టర్ల ద్వారా 42 వేల కిలోల ఆహారం, వాటర్ బాటిళ్లు, పండ్లు జారవేత. వరద సహాయ చర్యలపై మంత్రులు పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కేశినేని చిన్ని, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ లతో లోకేష్ సమన్వయం. కృష్ణా నదిలో తగ్గుముఖం పట్టిన వరద. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ వద్ద 7,91,311 క్యూసెక్కుల వరద ప్రవాహం.

## జగన్ భారీ సాయం

ఎలాంటి చర్యలు అక్కడ లేవని వారు తెలిపారు. వరద ప్రాంతాల్లో షో చేస్తూ, ఫోటోలకు ఫోజులు ఇస్తూ, సీఎం చంద్రబాబు పర్యటిస్తున్నారని, అధికార యంత్రాంగమంతా ఆయనతో ఉంటూ, ప్రజల సమస్యలను గాలికొదిలేసిందని చెప్పారు. దీంతో వరద బాధితులు అనారోగ్యం పాలవుతున్నా, వారికి మందులు కూడా లభించడం లేదని, చివరకు పాలు కూడా దొరక్క తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. కాగా, నిన్న (సోమవారం) తన పర్యటనలో వరద బాధితుల పడుతున్న కష్టాలను స్వయంగా చూశానన్న వైయస్ జగన్, వారిని ఆదుకోవడంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైందని తెలిపారు. కూటమి ప్రభుత్వం వల్ల ఘోర తప్పిదం వల్లనే ఈ ఘటన చోటు చేసుకుందని, అయినా నింద తమపై మోపే ప్రయత్నం చేస్తున్నారని ఆయన చెప్పారు. వరద బాధితుల కోసం పార్టీ తరఫున కోటి రూపాయల సాయం ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. అది ఏ రూపంలో, ఎలా ఇవ్వాలనేది పార్టీ నాయకులతో చర్చించి, నిర్ణయం తీసుకుంటామని జగన్ వివరించారు. పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి, మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రులు మెరుగు నాగార్జున, వెల్లంపల్లి శ్రీనివాస్, కారుమూరి నాగేశ్వరరావు, కురసాల కన్నబాబు, మాజీ ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, కైలే అనిల్‌కుమార్, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కాపు కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ అడపా శేషు, పార్టీ నాయకుడు షేక్ ఆసిఫ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## నాగబాబు సంధించిన వ్యంగ్యాస్త్రాలు

నేపథ్యంలో జనసేన పార్టీ ముఖ్య నేత, మెగా బ్రదర్ నాగబాబు.. వైఎస్ జగన్ పై మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఎక్స్ లో ఒక సుదీర్ఘ పోస్టు పెట్టారు. ఈ వరదలు మానవ వైఫల్యమని జగన్ చెప్పడంపై ధ్వజమెత్తారు. "మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి గారు కృష్ణా నది వరదల విజిట్ కి వచ్చి, వరదల్ని "మూడేళ్ల క్రితం (2021) అన్నమయ్య ప్రాజెక్టు గేటు కొట్టుకుపోయి 44 మంది మృత్యువాత పడ్డారు. 15 మంది జాడ తెలియలేదు. ఐదు ఊర్లు పూర్తిగా నేల మట్టమయ్యాయి. వందలాది పశువులు చనిపోయాయి. ఎటుచూసినా కూలిన ఇళ్లు. ఇంకా గూడారాల మధ్యనే అనేకమంది నివాసం. చెయ్యేరులో పెద్ద ఎత్తున ఇసుక తవ్వుతారు. అందుకోసం నదిలో లారీలు దిగుతాయి. డ్యాం గేట్లు ఎత్తితే అవి వరదలో చిక్కుకుపోతాయి కాబట్టి, వాటిని పైకి తరలించే వరకూ డ్యాం గేట్లు ఎత్తనివ్వకుండా ఆపారనేది ప్రధాన ఆరోపణ. రాష్ట్ర ప్రభుత్వ ప్రాజెక్టుల నిర్వహణ లోపం వలనే అన్నమయ్య ప్రాజెక్టు గేటు కొట్టుకుపోయిందని, ఇది దేశంలో ఒక కేస్ స్టడీ అని కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పార్లమెంటులో అన్నారు" అని నాగబాబు తన పోస్టులో పేర్కొన్నారు.

## జిల్లాలకూ హైడ్రా !

మేలే చేశాయన్నట్లుగా హైడ్రా మరో అడుగు వేస్తోంది. జిల్లాల్లోనూ దమ్ము చూపనుంది.. హైడ్రా తరహాలోనే తమ ప్రాంతంలోనూ ఓ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఇప్పటికే పలుచోట్ల నుంచి డిమాండ్లు వస్తున్నాయి. మా ఊరిలో ఒకప్పుడు 8 ఎకరాల్లో చెరువు ఉండేదంటూ.. దాన్ని వెదికి పెట్టమని కొందరు పోలీసులకూ ఫిర్యాదు చేయడం గమనార్హం. ఈ నేపథ్యంలో హైడ్రాను జిల్లాలకూ విస్తరించనున్నారని తెలుస్తోంది. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాల్లోనూ హైడ్రా తరహా చర్యలు తీసుకుంటామనే సంకేతాలు ఇచ్చారు. చెరువుల ఆక్రమణ క్షమించరాని నేరం అని వ్యాఖ్యానించారు. దీంతో తీవ్ర నష్టం జరుగుతోందని.. అందుకు అడ్డుకట్ట వేసేందుకు హైడ్రాను తీసుకొచ్చామని పేర్కొన్నారు. దీనిని జిల్లాలకూ విస్తరించాలనే డిమాండ్ వస్తోందని తెలిపారు. అయితే, జిల్లాల యంత్రాంగమే ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకుని ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని వ్యాఖ్యానించారు. తాజాగా వరదలకు ఖమ్మం నగరం తీవ్రంగా ప్రభావితమైన సంగతి తెలిసిందే. ఆ నగరాన్ని ఆనుకుని ప్రవహించే మున్నేరు వాగు పోటెత్తడంతో ఈ పరిస్థితి వచ్చింది. వందేళ్లలో లేనంత వరద కారణంగానే ఇలా జరిగిందని.. 45 సెంటీమీటర్ల వర్షం కురిసిందని మంత్రి తుమ్మల చెప్పగా.. 75 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా 42 సెం.మీ వర్షం పడిందని సీఎం రేవంత్ అన్నారు. మున్నేరు ఆక్రమణల వల్లే ఖమ్మంలో భారీగా వరదలు వచ్చాయని ప్రకటించారు. సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్స్ ద్వారా గుర్తించి వీటిని తొలగిస్తామని వెల్లడించారు. మున్నేరు రిటైనింగ్ గోడ ఎత్తు పెంపుపై ఇంజనీర్లతో చర్చిస్తామని చెప్పారు. వరదలపై మాజీ మంత్రి హరీశ్ ఇష్టారీతిన మాట్లాడుతున్నారని.. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆక్రమణలపై కూడా స్పందించాలని కోరారు. ఆక్రమించిన స్థలంలో పువ్వాడ ఆస్పత్రి కట్టారని.. వాటిని తొలగించాలని చెప్పాలని సూచించారు. రేవంత్ వ్యాఖ్యలను బట్టి చూస్తే.. జిల్లాల్లోనూ హైడ్రా తరహా వ్యవస్థ ఏర్పాటవుతుందని స్పష్టం అవుతోంది. దాని మొదటి టార్గెట్ ఖమ్మం జిల్లానే అవుతుందని కూడా తెలుస్తోంది. కొసమెరుపు: హైడ్రా అంటే డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ మానిటరింగ్ అథారిటీ. మరి జిల్లాల్లో ఏర్పాటు చేసే సంస్థలకు ఆ జిల్లా పేరు కలిసివచ్చేలా పేరు పెట్టాల్సి ఉంటుంది.

## పిఠాపురం నుంచి భారీ వరద సాయం

పిఠాపురం అని కూడా దాని మీద రాసుంది. వరద బాధితులకు ఏకంగా నాలుగు టన్నుల కూరగాయలను విజయవాడకు పంపించారు. మరి ఇంత భూరి విరాళం ఎవరు ఇచ్చారు అంటే తెలుగుదేశం పార్టీకి చెందిన పిఠాపురం నియోజకవర్గం సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే వర్మ ఈ విధంగా వితరణ చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఆయన మరింతగా సాయం చేయడానికి కూడా సిద్ధం అని చెబుతున్నారు. కరెక్ట్ టైం లో కరెక్ట్ పొలిటింగ్ టైమింగ్ తో పిఠాపురం వర్మ ఈ సాయం చేశారు అని అంటున్నారు. పిఠాపురంలో వర్మ జస్ట్ మాజీ ఎమ్మెల్యే మాత్రమే. ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇస్తారని అంటున్నా ఇంకా అది ఏమీ వర్కౌట్ కావడంలేదు. %బాశ్రీంశీ =ఝు౦% - అందుకే వెళ్లలేకపోయా... అర్థం చేసుకోండంటూ పవన్! మరో వైపు పిఠాపురం నా అడ్డా అంటూ వర్మ ఇటీవల ప్రకటించారు. ఆయన తనదైన రాజకీయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలోనే ఆయన తన ఉదారత అలా చాటుకుంటూ మెయిన్ స్ట్రీమ్ న్యూస్ లోకి వచ్చేశారు. అంతే కాదు ఆయన చంద్రబాబు దీక్షా దక్షతలను మెచ్చుకున్నారు. చంద్రబాబు గతంలో తుఫానులు వచ్చినపుడు ఆదుకున్నారని, ఆయనకు సైక్లోన్ క్రైసిస్ మేనేజ్మెంట్ అన్నది బాగా తెలుసు అని వర్మ కితాబు ఇచ్చారు. ఇపుడు కూడా విజయవాడ ముప్పు నుంచి కాపాడడం బాబుకే సాధ్యం అని వర్మ అంటున్నారు. మొత్తం మీద చూస్తే పిఠాపురం వర్మ బెజవాడ వరద బాధితులకు సాయం చేయడం ద్వారా పిఠాపురాన్ని మరోసారి వార్తలలో నిలిపారు అని అంటున్నారు.

# ఎడిటర్ వాయిస్

## ఏకపక్ష ఆంక్షలు నేరం

రెండో ప్రపంచ యుద్ధంలో (అప్పుడు ఉక్రెయిన్ సోవియట్ రష్యాలో అంతర్భాగం) నాజీ జర్మనీకి ఏజంటుగా వ్యవహరించి స్వంత దేశానికే ద్రోహం తలపెట్టిన స్టెపాన్ బండెరా వంటి పరమ నీచుల మద్దతుతో ఉక్రెయిన్‌ను అతగాడు పాలిస్తున్నాడు. పోనీ, ఆ సంగతి పక్కన పెడదాం. బుష్ హయాంలో గోర్బచేవ్‌తో కుదిరిన అంగీకారం ప్రకారం నాటో తూర్పు వైపుగా, అంటే రష్యా వైపుగా విస్తరించకూడదు. అదే మాదిరిగా ఉక్రెయిన్ విడి పోయినప్పుడు రష్యా-ఉక్రెయిన్ దేశాల నడుమ మిన్స్క్ ఒప్పందం కుదిరింది. ఆ ఒప్పందాన్ని ఉక్రెయిన్ ఏకపక్షంగా ఉల్లంఘించింది. బ్రిటన్, అమెరికా దేశాలు ఉక్రెయిన్‌లో తమ కీలుబొమ్మ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఆ ప్రభుత్వం ద్వారా ఈ ఉల్లంఘన జరిగేట్టు చేశాయి. ఆ ఒప్పందానికే గనుక ఉక్రెయిన్ కట్టుబడి వుంటే ఈ యుద్ధమే జరిగేది కాదు. పోనీ, ఆ విషయాన్నీ పక్కన పెడదాం. భారతదేశం తన స్వప్రయోజనా లను దృష్టిలో ఉంచుకుని రష్యా నుండి చమురు కొనుగోలు చేస్తోంది. తద్వారా మన దేశం సామ్రాజ్యవాదులు విధించిన ఆంక్షలను పక్కన పెట్టినట్టయింది. దీనినీ పక్కన పెడదాం. అసలు ఈ "ఏకపక్ష" ఆంక్షలకు ఉన్న నైతికత ఏమిటో చర్చిద్దాం. పశ్చిమ సామ్రాజ్యవాద దేశాలు తమ ఆదేశాలను ఖాతరు చేయని దేశాలపై విధించే ఆంక్షలనే మనం ఇక్కడ ఏకపక్ష ఆంక్షలు అంటున్నాం. వీటికి ఐక్యరాజ్యసమితి ఆమోదం ఎంత మాత్రమూ లేదు. అన్ని దేశాలకూ ఉమ్మడి వేదికగా ఉన్న ఐరాస ఆమోదంతో ఎప్పుడైనా, ఏ దేశం మీదనైనా ఆంక్షలు విధిస్తే వాటి సంగతి వేరు. అప్పుడు ప్రపంచ ప్రయోజనాలు మొత్తంగా పరిగణనలోకి తీసుకునే వీలుంటుంది. కాని ఈ ఏకపక్ష ఆంక్షలు వేరు. సామ్రాజ్యవాద దేశాల ఆదేశాలను వ్యతిరేకించినందుకు క్యూబా నుంచి వెనిజులా వరకు, సిరియా నుండి లిబియా వరకు పలు దేశాలు ఈ విధమైన ఏకపక్ష ఆంక్షలకు లోనుకావలసి వచ్చింది. ఈ ఏకపక్ష ఆంక్షలకు అనుగుణంగా నడుచుకోవడం అంటే మన దేశం కూడా సామ్రాజ్యవాద దేశాల దూకుడుకు, దానిలో భాగంగా అమలు చేసే కుట్రలకు ఆమోదం వేసినట్టే అవుతుంది. ఈ ఏకపక్ష ఆంక్షలకుండే ప్రత్యేక లక్షణం: అవి ప్రజలను దెబ్బ తీస్తాయి. నిజంగానే ఈ తరహా ఆంక్షలు ప్రజలను దెబ్బ తీయడానికే ఉద్దేశించబడినటువంటివి. ఎంత బలంగా అవి ప్రజలను దెబ్బ తీస్తాయో అంత బాగా ఈ ఆంక్షలు అమలు జరిగినట్టు లెక్క. యుద్ధ సమయంలో సాధారణ పౌరుల మీద బాంబు దాడులు చేయకూడదు. కాని కొన్ని సార్లు బాంబు దాడులు జరుగుతూం టాయి (ప్రస్తుతం గాజాలో మాదిరిగా). అప్పుడు సాధారణ ప్రజానీకాన్ని మూకుమ్మడిగా శిక్షించడానికి పూనుకున్నట్టే లెక్క. అదే మాదిరిగా ఈ ఆంక్షలు కూడా సామాన్య ప్రజలను, వారు చేసిన నేరం ఏమీ లేకపోయినా, శిక్షిస్తాయి. నాల్గవ జెనీవా సదస్సు తీర్మానం లోని 33వ అధికరణం ప్రకారం ఆ విధంగా చేయడం యుద్ధ నేరంగా పరిగణించబడుతుంది. అదే మోతాదు ప్రభావాన్ని ప్రజల మీద కలిగించే ఆంక్షలు కూడా యుద్ధ నేరంతో సమానమే. ఇప్పుడు జెలెన్‌స్కీ ఆ నేరాన్నే చేయమని మన దేశాన్ని మోడీ ద్వారా అడుగుతున్నాడు! ఈ ఆంక్షలు రష్యా దేశ ప్రజలను ఎంత వరకూ దెబ్బ తీశాయన్నది ఇక్కడ అప్రస్తుతం. ఆంక్షల వెనుక లక్ష్యమే ఇక్కడ ప్రధానం. ఆ లక్ష్యం యుద్ధ నేరానికి పాల్పడిన దానితో సమానం. ఆ దేశం తప్పు చేసింది కాబట్టే మేం ఆంక్షలు విధించాం అంటున్నది సామ్రాజ్యవాదం. తమ చర్యను ఈ విధంగా సమర్ధించుకోవడం వెనుక న్యాయబద్ధత ఏమీ లేదు. ఆంక్షలకు గురైన దేశంలోని ప్రభుత్వం ఆ దేశపు ప్రజానీకపు మద్దతుతో నడిచేదే ఐతే, అప్పుడు ఈ ఆంక్షలు ఒక ప్రజామోదం పొందిన ప్రభుత్వపు సార్వభౌమాధికారాన్ని దెబ్బ తీసినట్టు అవుతుంది. వారిని సమిష్టిగా శిక్షించినట్టు అవుతుంది. అందుచేత ఇది సామాన్య పౌరులను బాంబు దాడులతో మూకుమ్మడిగా చంపడం వంటి యుద్ధ నేరంతో సమానమే. నిజానికి ఈ ఆంక్షల ప్రభావం పౌరుల మీద జరిపే బాంబు దాడులు కలిగించే ప్రభావం కన్నా ఎక్కువ. బాంబు దాడులు ఎటువంటి మిలిటరీ లక్ష్యమూ లేకుండా, సామాన్య పౌరుల మీద జరుగుతాయి. ఐతే వాటి ప్రభావం ఆ దాడులు జరిగిన ప్రాంతం మీదనే పడుతుంది. కాని ఆంక్షల ప్రభావం ఒక దేశ ప్రజానీకం మొత్తం మీద పడుతుంది. బాంబు దాడుల నుండి తప్పించుకోడానికి వేరే ప్రదేశానికి తరలిపోవచ్చు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# ఓ.పి.ఎస్ మాత్రమే న్యాయమైనది




యు.పి.ఎస్ పథకంలో వేతనం నుండి 10 శాతం రికవరీ కొనసాగుతుంది. ప్రభుత్వం 18.5 శాతం చెల్లిస్తుంది. అంటే మొత్తం 28.5 శాతం పైకం పెన్షన్ ఫండ్‌కు జమ చేయాలి కదా. కానీ 10 ప్లస్ 10, 20 శాతం మాత్రమే ఫండ్‌కు జమ చేస్తారట. మిగిలిన 8.5 శాతంతో ప్రభుత్వం ప్రత్యేక ఖాతా ఏర్పాటు చేస్తుందట. మార్కెట్ పెట్టుబడుల్లో లాభాలు తగ్గితే అందులోంచి బదిలీ చేస్తారట. ఉద్యోగి పెన్షన్ ఫండ్ అకౌంట్‌లో ఉన్న మొత్తం పైకం ప్రభుత్వం తీసుకుని, పెన్షనర్‌కు గ్యారెంటీ పెన్షన్, అనంతరం జీవిత భాగస్వామికి గ్యారంటీ ఫ్యామిలీ పెన్షన్ అమలు చేస్తారట. ఇరువురి మరణం తరువాత మిగిలిన 40 శాతం వారసులకు ఇవ్వరట. ప్రభుత్వ ఖాతా లోకి వెళ్లిపోతుంది. ఉద్యోగికి 25 సంవత్సరాల సర్వీస్ వుంటే అతని పెన్షన్ ఫండ్‌లో వుండే మొత్తం సొమ్ము ప్రభుత్వం తీసుకోవడానికి అతడు అంగీకరిస్తే, అతడి పదవీ విరమణకు ముందు చివరి 12 నెలల సరాసరి బేసిక్ వేతనంలో 50 శాతం గ్యారెంటీ పెన్షన్ ఇస్తారు. ఓ.పి.ఎస్ పథకంలో 10 సంవత్సరాల సర్వీస్ వుంటే చాలు. సర్వీస్ చివరి నెల మూల వేతనంలో 50 శాతం గ్యారెంటీ పెన్షన్ అమలులో వుంది. ఎన్.పి.ఎస్ పథకంలో రికవరీ చేసే 24 శాతంలో 60 శాతం పదవీ విరమణ సమయంలో తీసుకునే వెసులుబాటు ఉంది కదా. యు.పి.ఎస్ పథకంలో 20 శాతంలో మాత్రమే 60 శాతం పొందే వీలు వుంటుంది. అంటే ఫండ్ నుండి 60 శాతం తీసేసుకుంటే 40 శాతం మాత్రమే పెన్షన్ లభిస్తుంది. ఎన్.పి.ఎస్ పథకంలో 50 శాతం పెన్షన్ వుండదు. గ్యారెంటీ లేదు. పాతిక సంవత్సరాల సర్వీస్ వుంటే 50 శాతం పెన్షన్ లభిస్తుంది. ఇరవై సంవత్సరాల సర్వీస్ వుంటే ఆ మేరకు పెన్షన్ తగ్గిస్తారు. అంటే 40 శాతం మాత్రమే పెన్షన్ వుంటుంది. పది సంవత్సరాల సర్వీస్ వుంటే మూల వేతనంలో 20 శాతం మాత్రమే పెన్షన్ వస్తుంది. కనీస పెన్షన్ 10 వేలు వుంటుంది. ఓ.పి.ఎస్ పథకంలో కనీస పెన్షన్ రూ.9000.

**కుటుంబ పెన్షన్ :** యు.పి.ఎస్, ఎన్.పి.ఎస్ పథకంలో ఫ్యామిలీ పెన్షన్ జీవిత భాగస్వామి వరకే పరిమితం. పెన్షన్ పైకంలో 60 శాతం పెన్షన్ ఫ్యామిలీ పెన్షన్ కింద చెల్లిస్తారు. పెన్షన్ రూ.50,000 అయితే ఫ్యామిలీ పెన్షన్ రూ.50,000లో 60 శాతం రూ.30,000. పెన్షన్ రూ.10,000 అయితే కుటుంబ పెన్షన్ రూ.60 శాతం అంటే రూ.6000. కనీస పెన్షన్ రూ.10,000 కుటుంబ పెన్షన్‌కు వర్తించదు. ఓ.పి.ఎస్ పథకంలో పెన్షనర్ మరణిస్తే పదవీ విరమణ చేసిన 7 సంవత్సరాలు లేక ఉద్యోగికి 67 సంవత్సరాలు వచ్చే వరకు, ఏది ముందయితే ఆ తేదీ వరకు, చివరి నెల వేతనంలో 50 శాతం పెన్షన్ చెల్లిస్తారు. ఆ తరువాత 30 శాతం కుటుంబ పెన్షన్ చెల్లించాలి. కనీస కుటుంబ పెన్షన్ రూ.9000. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కరువు భత్యం లెక్కలు తీసుకుంటే 1.4.2025 నాటికి 57 శాతం కరువు భత్యం కలుపుకుంటే రూ.14,130 ఇవ్వవలసి వుంటుంది. పెన్షనర్, జీవిత భాగస్వామి కూడా మరణించిన పక్షంలో వారిపై ఆధారపడిన వితంతువు కుమార్తె, విడాకులు పొందిన కుమార్తె, వికలాంగుడైన కుమారుడు, వీరిలో ఒకరికి జీవితాంతం, కుమార్తె పునర్వివాహం వరకు కుటుంబ పెన్షన్ చెల్లిస్తారు. యు.పి.ఎస్, ఎన్.పి.ఎస్ పథకాల్లో ఈ ప్రస్తావనే లేదు. భార్య, భర్తకే పరిమితం.

కరువు భత్యం

ఓ.పి.ఎస్ పథకంలో వుంది. ఎన్.పి.ఎస్ లో లేదు. యు.పి.ఎస్ పథకంలో చేర్చారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 2016 నుండి ప్రస్తుత కరువు భత్యం లెక్కిస్తున్నారు. 1.4.2025 నాటికి 57 శాతం కరువు భత్యం పెన్షన్‌తో కలిపి ఇస్తారా అన్నది పెద్ద సందేహం. 1.4.2025 నాటికి డి.ఎ లెక్కలు తీయడానికి మరో కొత్త ప్రాతిపదిక తయారు చేసి జీరో నుండి డి.ఎ లెక్కలు ప్రారంభించే అపాయం పొంచి వుంది. లేకుంటే కనీస పెన్షన్ 9000 నుండి యు.పి.ఎస్ లో రూ.10,000 చేసే ప్రతిపాదన ఎలా వచ్చినట్టు? సోమనాథన్ కమిటీ కనికట్టు కాదు కదా! ఇదే జరిగితే 1.4.2025 నుండి అమలయ్యే యు.పి.ఎస్ పథకంలో కరువు భత్యం గురించిన ప్రస్తావన వుండకపోవచ్చు. పెన్షన్ మాత్రమే చెల్లించవచ్చు. మనం ఎదురు చూస్తున్న 57 శాతం కరువు భత్యం ఎండమావి అవుతుందా? కుటుంబ పెన్షన్ రూ.6000 మాత్రమే ఇస్తారా? అందుకనే యు.పి.ఎస్ వద్దు, ఎన్.పి.ఎస్ వద్దు. ఓ.పి.ఎస్ మాత్రమే కావాలి అంటున్నాం.

**కమ్యుటేషన్ :** ఓ.పి.ఎస్ పథకంలో నెలసరి పెన్షన్‌లో 40 శాతం చొప్పున 12 సంవత్సరాలకు లెక్కించి మొత్తం పైకం పెన్షనర్‌కు పదవీ విరమణ చేసే సమయంలో ముందస్తుగా చెల్లిస్తారు. 15 సంవత్సరాల తరువాత ఆ 40 శాతం తిరిగి పెన్షన్లో కలిపి ఇస్తారు. ఈ 15 సంవత్సరాలకు కూడా మొత్తం పెన్షన్‌కు కరువు భత్యం వుంటుంది. అంటే ముందుగా తీసుకున్న 40 శాతానికి కూడా. ఈ సదుపాయం ఎన్.పి.ఎస్, యు.పి.ఎస్ పథకాల్లో లేదు.

# బీపీతో బాధపడుతున్నారా .. అయితే !




మారిన జీవన విధానం, ఆహార అలవాట్లతో ప్రపంచంలో 40 శాతం జనాభా అధికరక్తపోటుతో బాధపడుతున్నది. 2025 నాటికి ఈ సంఖ్య 150 కోట్లకు చేరుకుంటుందని అంచనా. ఒకప్పుడు కేవలం వయోజనులలో మాత్రమే కనిపించిన ఈ సమస్య ప్రస్తుతం పాతికేళ్లు కూడా నిండని వారిలో కూడా కనిపిస్తున్నది. ఒక్కసారి రక్తపోటు వచ్చిందంటే జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. రక్తపోటు మూలంగా హృదయ సంబంధిత సమస్యలతో పాటు, బ్రెయిన్ హెమరేజ్, పక్షవాతం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అందుకే రక్తపోటును అదుపులో ఉంచుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో బీపీని అదుపులో ఉంచుకోవడానికి ఈ పండ్లను తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. కాలంతో సంబంధం లేకుండా లభించే పండు అరటిపండు. జీర్ణక్రియను మెరుగుపరచడంలో ఉపయోగపడే అరటి పండు రక్తపోటుకు దివ్యౌషధంగా పనిచేస్తుంది. ప్రతీరోజూ రాత్రి పడుకునే ముందు ఒక అరటి పండు తీసుకోవడం వల్ల మంచి నిద్రతో పాటు రక్తపోటు అదుపులో ఉంటుందని చెబుతున్నారు. అరటితో పాటు కివీ పండు కూడా రక్తపోటును నియంత్రణలో ఉంచేందుకు సాయం చేస్తుంది. కివీలోని యాంటీ-ఆక్సిడెంట్లు, మినరల్స్ జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తాయి. అలాగే రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తాయి. వీటితోపాటు రక్తపోటును అదుపులో ఉంచుతాయి. ఇక సీజనల్ గా లభించే మామిడి పండు కూడా రక్తపోటును అదుపులో ఉంచడంలో ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. రక్తపోటు సమస్యలతో బాధపడేవారు కచ్చితంగా మామిడి తీసుకోవాలని చెబుతున్నారు. ఇందులో ఉండే బీటా కెరోటిన్, ఫైబర్ ఆరోగ్యానికి మేలు చేస్తుందని సూచిస్తున్నారు.

## తీర్పు వాయిస్

# కోర్టులో కేసు, బయట సెటిల్మెంటు.. ?



తొలుత పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం, ఆనాక కోర్టులో వాదనలు జరగడం.. తీరా కొంతకాలం అయ్యాక బాధితులు, నిందితులు కోర్టు బయట తమ సమస్యలు పరిష్కరించేసుకోవడం.. వంటి వాటికి పాల్పడే వారిపై తాజాగా హైకోర్టు సీరియస్ గా రియాక్ట్ అయ్యింది. ఇలాంటి పనుల వల్ల పోలీసులు, కోర్టు సమయం వృథా అవుతుందని తెలిపింది. అవును... కోర్టులో విచారణ జరుగుతున్న సమయంలో కోర్టు వెలుపల నిందితులు, బాధితులు ఒక అండర్ స్టాండింగ్ కి వచ్చి సెటిల్ చేసుకోవడం అనే అంశంపై తాజాగా బాంబే హైకోర్టు సీరియస్ గా రియాక్ట్ అయ్యింది. "విచారణ అధికారి, కోర్టు సమయాన్ని వృథా చేసే అలాంటి వ్యక్తులపై భారీ మూల్యం విధించేలా బలమైన యంత్రాంగాన్ని అభివృద్ధి చేయాలని వ్యాఖ్యానించింది. వివరాల్లోకి వెళ్తే... థానే జిల్లాలోని మీరా భయందర్ పోలీస్ స్టేషన్ లో అత్యాచారానికి సంబంధించిన ఎఫ్.ఐ.ఆర్. నమోదు అయ్యింది. ఈ సమయంలో న్యాయవాది జోతిరాం యాదవ్ దాఖలుచేసిన పిటిషన్ లో తమ క్లైంట్ కు బధితులకు సంబంధం ఉందని.. కొన్ని అపార్థాల వల్ల ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయబడిందని పేర్కొన్నారు. ఈ సమయంలో బాధితురాలు కూడా కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. ఆమె తరుపున న్యాయవాది మమతా హస్రజని సమర్పించారు. నిందితుడు, బాధితురాలు తమ విభేదాలను పరిష్కరించేసుకున్నారని తెలిపారు. అయితే.. పోలీసుల తరుపున హాజరైన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన్వీర్ ఖాన్ మాత్రం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది అత్యాచార కేసు అని, ఇది తీవ్రమైన నేరమని, నిందితుడు బాధితురాలి ఫోన్ నెంబర్ ను సోషల్ మీడియాలో అప్ లోడ్ చేశాడని.. ఫలితంగా పలు అశ్లీల సందేశాలు వచ్చాయని.. ఈ బెయిల్ పిటిషన్ ను వ్యతిరేకించాలని.. నిందితులు, బాధితులు తమ విభేదాలను పరిష్కరించుకున్నప్పటికీ అలాంటి చర్యలను క్షమించరాదని న్యాయస్థానాన్ని కోరారు. దీంతో... నిందితుడిపై వచ్చిన ఈ తీవ్రమైన ఆరోపణలను దృష్టిలో ఉంచుకుని, ఆ వ్యక్తి బెయిల్ పిటిషన్ ను పరిగణలోకి తీసుకోవడానికి కోర్టు మొదట ఇష్టపడలేదు. అయితే... బాధితురాలి అఫిడవిట్ ను కూడా పరిగణలోకి తీసుకుని, కొన్ని షరతులు విధిస్తూ జస్టిస్ పీతలే బెయిల్ మంజూరు చేశారు. ఈ సమయంలోనే జస్టిస్ సీరియస్ గా రియాక్ట్ అయ్యారు.. కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా... బాధితులు, నిందితులు ఒక చోట చేరి, వారి విభేదాలను పరిష్కరించుకున్నారు.. ఆపై బాధితుడు బెయిల్ మంజూరు చేయడానికి అటువంటి చర్యలను రద్దు చేయడానికి కూడా సమ్మతి ఇస్తారు. దీనివల్ల కోర్టు విలువైన సమయం కూడా వృథా అవుతుంది. ఇలా అధికారులు, కోర్టు సమయాన్ని వృథాచేసేవారిపై భారీ ఖర్చులు విధించడానికి బలమైన యంత్రాంగాన్ని అభివృద్ధి చేయాలని కోర్టు అభిప్రాయపడింది.



## బిజినెస్ వాయిస్

# ఈ 17 నగరాల్లో పెట్టుబడులు పెడితే ఇక తిరుగులేనట్టే!

ప్రముఖ అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ దిగ్గజ సంస్థ.. కొలియర్స్ సంచలన అధ్యయనాన్ని వెలువరించింది. భారతదేశంలో 17 నగరాలు రియల్ ఎస్టేట్ రంగ వృద్ధికి ఆశాకిరణాలుగా ఉన్నాయని పేర్కొంది. ఈ 17 నగరాలు రియల్ ఎస్టేట్ రంగ వృద్ధికి హాట్ స్పాట్లుగా ఉన్నాయని తెలిపింది. వీటిలో ఆంధ్రప్రదేశ్ నుంచి తిరుపతి, విశాఖపట్నం చోటు దక్కించుకోవడం విశేషం. అయితే దేశంలో ఈ 17 నగరాలు కేవలం రియల్ ఎస్టేట్ రంగానికే కాకుండా పలు అవకాశాల ఆధారంగా అభివృద్ధి చెందుతున్నాయని కొలియర్స్ వెల్లడించింది. మన దేశంలో తిరుపతి (ఆంధ్రప్రదేశ్), షిరిడీ (మహారాష్ట్ర), వారణాసి (ఉత్తరప్రదేశ్), ద్వారక (గుజరాత్), అయోధ్య (ఉత్తరప్రదేశ్), పూరి (ఒడిశా) వంటి ఆధ్యాత్మిక నగరాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని కొలియర్స్ తన నివేదికలో వెల్లడించింది. మనదేశంలో ఎక్కువ మంది హిందువులు దర్శించే పుణ్యక్షేత్రాల్లో తిరుపతి, షిరిడీ, కాశీ, అయోధ్య, ద్వారక, పూరి చోటు దక్కించుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రియల్ ఎస్టేట్ రంగ అభివృద్ధికి ఈ ఆధ్యాత్మిక నగరాల్లో అవకాశాలున్నాయని కొలియర్స్ వెల్లడించింది. అలాగే ఆంధ్రప్రదేశ్ లో అతిపెద్ద నగరమైన విశాఖపట్నం పర్యాటక రంగానికి పేరుపొందింది. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధానిగా ఈ నగరానికి పేరుంది. ఈ నేపథ్యంలో విశాఖలో స్థిరాస్థి వృద్ధికి అపార అవకాశాలున్నాయని కొలియర్స్ తెలిపింది. అలాగే తమిళనాడులో రెండో అతిపెద్ద నగరంగా ఉన్న కోయంబత్తూరు, కేరళలో అతిపెద్ద నగరమైన కోచి (కొచ్చిన్)లోనూ రియల్ ఎస్టేట్ రంగానికి మంచి పరిస్థితులు ఉన్నాయని కొలియర్స్ తన నివేదికలో వెల్లడించింది. టాప్ 17 నగరాల్లో అమృత్ సర్ (పంజాబ్), అయోధ్య (ఉత్తరప్రదేశ్), కోయంబత్తూర్ (తమిళనాడు), ద్వారక (గుజరాత్), ఇండోర్ (మధ్యప్రదేశ్) తొలి ఐదు స్థానాల్లో ఉన్నాయని కొలియర్స్ పేర్కొంది. దేశంలో తాము గుర్తించిన 17 నగరాల్లో ఆధ్యాత్మిక పర్యాటకం, డిజిటలైజేషన్, డేటా సెంటర్ల ఏర్పాటు, రియల్ ఎస్టేట్ రంగ వృద్ధికి అధిక అవకాశాలున్నాయని కొలియర్స్ తెలిపింది. ఈ నగరాల్లో హౌసింగ్, హాస్పిటాలిటీ, రిటైల్ రంగం, వాణిజ్య, వ్యాపార రంగాల వృద్ధికి ఆశాజనక పరిస్థితులున్నాయని పేర్కొంది. ఈ నగరాల్లో ఇప్పటికే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక మునిసిపల్ కార్పొరేషన్ మౌలిక వసతుల కల్పనకు తీసుకుంటున్న చర్యలు కలిసివస్తాయని వివరించింది. కాగా తాము పేర్కొన్న 17 నగరాల్లో అన్ని రకాల వృద్ధికి అవకాశాలు లేవని కొలియర్స్ తెలిపింది. ఒక్కో నగరం.. కొన్నింటికి అనుకూలంగా ఉన్నట్టు వివరించింది. తిరుపతిలో గృహ నిర్మాణం, ఆతిథ్య రంగం, రిటైల్ రంగాలకు అవకాశాలున్నాయని తెలిపింది. విశాఖపట్నంలో రెసిడెన్షియల్, వేర్ హౌసింగ్ బిజినెస్, రిటైల్, డేటా సెంటర్ల ఏర్పాటు వంటి వాటికి అపార అవకాశాలున్నట్టు పేర్కొంది.



## హెల్త్ వాయిస్

# దీర్ఘకాలం సెక్స్‌కి దూరంగా ఉంటున్నారా?

శృంగారానికి, ఆరోగ్యానికి, అనుబంధానికీ.. అవినాభావ సంబంధం ఉందని అంటారు. రెగ్యులర్ గా సెక్స్ లో పాల్గొనడం వల్ల ఆరోగ్యంతో పాటు జీవితంలో అనుబంధం పెరుగుతుందని చెబుతుంటారు. అయితే... అనేకరకాల కారణాల వల్ల మహిళల్లో ఈ ఆసక్తి తగ్గిపోతుంటుందని, ఇతర సమస్యలను దీనికి ముడిపెట్టి మరికొంతమంది తగ్గించేసుకుంటారని అంటుంటారు. %అయితే... శృంగారానికి సుధీర్ఘకాలం దూరమైతే మాత్రం పలు సమస్యలు వస్తాయని అంటున్నారు నిపుణులు! ఇదే సమయంలో పలు కారణాలవల్ల ఈ విషయంపై ఆసక్తి తగ్గుతుంటే పాటించాల్సిన పలు చిట్కాలూ చెబుతున్నారు. అప్పటికీ సమస్య పరిష్కారం కానిపక్షంలో సంబంధిత నిపుణులను సంప్రదించడం బెటరని అంటున్నారు. అవును... దీర్ఘకాలం పాటు శృంగరానికి దూరమవ్వడం వల్ల వెజైన్ ఆరోగ్యం దెబ్బతిని.. కాలక్రమేణా ఇది వైజెనల్ ఇంఫెక్షన్లకు దారితీసే ప్రమాదం ఉంటుందని అంటున్నారు నిపుణులు. రెగ్యులర్ గా శృంగారంలో పాల్గొనకపోవడం వల్ల వ్యక్తిగత భాగాలకు బ్లడ్ సర్క్యులేషన్ సరిగ్గా జరగదని.. ఫలితంగా వెజైనా పొడిబారిపోతుందని చెబుతున్నారు. ఇదే క్రమంలో దీర్ఘకాలం సెక్స్ కి దూరంగా ఉండటం వల్ల రోగ నిరోధక శక్తిపైనా ప్రతికూల ప్రభావం పడుతుందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. దీనివల్ల వ్యాధులను ఎదుర్కొనే సామర్థ్యం క్రమంగా తగ్గుతుందని చెబుతున్నారు! తక్కువలో తక్కువ వారంలో కనీసం రెండుసార్లు శృంగారంలో పాల్గొనే వారిలో ఎక్కువ మొత్తంలో కొన్ని రకాల యాంటీ బాడీలు నిడుదలైనట్లు అధ్యయనాల్లో రుజువైందని చెబుతున్నారు! ఇలా శృంగారానికి దూరంగా ఉండటం వల్ల పైన చెప్పుకున్న శారీరక సమస్యలే కాకుండా మానసిక సమస్యలు కూడా వస్తాయని చెబుతున్నారు! స్ట్రెస్ బస్టర్ గా పేర్కొనే శృంగారానికి దూరంగా ఉండటం వల్ల మానసిక ప్రశాంతత దురమవుతుందని చెబుతున్నారు. సెక్స్ లో పాల్గొన్నప్పుడు ఎండార్ఫిన్లు విడుదలవ్వడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుందని అంటున్నారు.

**కోరికలు పెరిగే చిట్కాలు!:**

శృంగారానికి దూరంగా ఉండటానికి కారణాలు ఏమైనప్పటికీ కొన్ని చిట్కాలు పాటించడం వల్ల తిరిగి ఆ కోరికలు పెరిగే అవకాశాలున్నాయని అంటున్నారు నిపుణులు. ఇందులో భాగంగా... దంపతులిద్దరు కాసేపైనా ఏకాంతంగా గడిపేలా ప్లాన్ చేసుకోవాలని.. ఈ సమయంలో శృంగారంలో తమ తమ ఫ్యాంటసీలను ఒకరితో ఒకరు షేర్ చేసుకోవాలని చెబుతున్నారు. ఇదే సమయంలో ఇద్దరూ కలిసి కపుల్ వ్యాయామాలు చేయడం.. ఒత్తిడిని దూరం చేసుకునే విషయంలో సహకరించుకోవడం చేయాలని.. అప్పుడప్పుడూ వెకేషన్ కు వెళ్లాలని.. ఇలా చేయడం కచ్చితంగా వర్కవుట్ అవుతుందని అంటున్నారు.

విశ్వ వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

బుధవారం/ సెప్టెంబర్/4/2024


www.viswamvoice.com

# అన్నవరం ప్రసాదం.. మానవ మాత్రులకు అమృతం



## అన్నవరం ప్రసాదానికి ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ. గుర్తింపు
## ప్రమాణాల గుర్తింపు పత్రం ఆవిష్కరణ
## ప్రచారం చేసుకోవడంలో దేవస్థానం నిర్లక్ష్యం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :**
కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం రత్నగిరి శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామికి దినదినం నివేదించే ప్రసాదం ఎంతో ప్రాశస్త్యం. ఎర్ర గోధుమ నూక, ఆవు నెయ్యి, పంచదార, యాలకుల పొడి, నీటిని వినియోగించి తయారీచేసే ఈ ప్రసాదం దేశ వ్యాప్తంగా ప్రసిద్ధి. ఈ ప్రసాదాన్ని సత్యదేవునికి నివేదించడంతో పాటు భక్తులకు కూడా అందజేస్తారు. ఈ ప్రసాదాన్ని కేవలం ఎండిన విస్తరాకుల్లోనే పొట్లాలను కట్టడం ఇక్కడి ప్రత్యేకత. ప్రసాదాన్ని దేవస్థానంపై కల్యాణం చేసుకున్న నూతన వధూవరులకు కానుకగా ఉచితంగా అందజేస్తే అదే సాధారణ భక్తులకు మాత్రం నిర్ణీత ధరలకు దేవస్థానం అమ్ముతూ ఉంటుంది. ఈ అన్నవరం ప్రసాదం రుచి భక్తులను, ఆహార ప్రియులను ఎంతగానో ఆకట్టుకుని పేరు గడించింది. ఇది సత్యదేవుని ప్రసాదం, అన్నవరం ప్రసాదంగా ఖ్యాతి పొందింది. ఈ అన్నవరం ప్రసాదాన్ని తిరుపతి లడ్డు ప్రసాదాలతోనూ, కాకినాడ కాజా, ఆత్రేయపురం పూతరేకులు వంటి తీపి పదార్ధాలతోనూ సరి పోల్చుతూ ఉంటారు. ఈ ప్రసాదం స్వామి వారికి ఎప్పటి నుంచి నివేదిస్తూ ఉన్నారు, గోధుమ నూక ప్రసాదం సంస్కృతి అన్నవరం దేవస్థానంపై ఎప్పుడు ప్రారంభం అయింది అన్న విషయంపై దేవస్థానం అధికారుల వద్ద కూడా ఖచ్చితమైన వివరాలు లేవు. ఉత్తరాది కూలీల ఆహార సంస్కృతి నుంచి ఇది అలవడి ఉంటుందని కొందరు పేర్కొంటూ ఉండగా, ఇది తరతరాలుగా వస్తున్నదని దేవాలయ అధికారులు, అర్చకులు పేర్కొంటున్నారు. గోధుమలతోనే ఈ ప్రసాదం తయారు చేయడం వెనుక ఉత్తరాది వారి ప్రభావం ఉందని అన్నవరం ప్రాంతంలో ప్రచారం ఉంది. 19వ శతాబ్దిలో కలకత్తా (నేటి కోల్‌కాతా) నుంచి మద్రాసు (నేటి చెన్నై) వరకూ వేసిన రైల్వేలైను అన్నవరం మీదుగా వెళ్ళిందనీ, ఆ రైలుకట్ట నిర్మించేందుకు వచ్చిన ఉత్తరాది వారి ఆహారంలోని గోధుమల వినియోగం స్థానికుల ఆహారంపై ప్రభావం పడి వుంటుందనీ, ఆ ఉత్తరాది కూలీలు చేసుకునే గోధుమల వంటకాన్ని చూసి నేర్చుకుని దాన్ని స్థానికులు స్వామి వారికి నివేదించడం వల్ల ఈ ప్రసాదం ప్రారంభమై ఉంటుందని ఓ కథనం ప్రచారంలో ఉంది. ఈ వాదనను దేవస్థాన అర్చకులు తిరస్కరిస్తూ ఉన్నారు. స్కంధ పురాణాంతర్గతంగా సత్యనారాయణ స్వామి వ్రతం ఉందనీ, స్వామి వారికి అరటి పళ్ళు, పాలు, నెయ్యి, గోధుమలు ఇష్టమనీ చెప్తున్నారు. తరతరాలుగా ఇదే ప్రసాదంగా ఉందని దేవస్థాన అధికారులు పేర్కొంటున్నారు. భారత దేశంలో దేశంలో తయారు చేసి, విక్రయించే ఏ ఆహార పదార్థాలకైనా భారత ఆహార పదార్థాల ప్రాధికార సంస్థ (ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా - ఎఫ్ ఎస్.ఎస్.ఏ.ఐ) గుర్తింపు తప్పనిసరిగా ఉండి తీరాల్సిందే. ఎట్టకేలకు ఇన్నేళ్లకు అన్నవరం రత్నగిరి దేవస్థానం సత్యనారాయణ స్వామి ప్రసాదానికి తాజాగా ఈ గుర్తింపు లభించింది. ఈ మేరకు ధృవీకరణ పత్రాన్ని ఆ సంస్థ దేవస్థానంనకు జారీ చేసింది. దీంతో దేవస్థానం యాజమాన్యం దేవస్థానంలోని రూ. 1,500 వ్రత మండపంలో మంగళవారం ఉదయం ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. దీనికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభను ముఖ్య అతిథిగా ఆహ్వానించింది. భారత ఆహార పదార్థాల ప్రాధికార సంస్థ జారీ చేసిన ధృవీకరణ పత్రాన్ని సత్యదేవుని పాదాలు చెంత ఉంచి పూజలు చేసారు. అనంతరం దానిని ఎమ్మెల్యేకు అందించి ఆమెతో ఆవిష్కరింప చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ శ్రీ సత్యనారాయణ స్వామి ప్రసాదానికి స్వచ్ఛత, నాణ్యత, తియ్యదనంలలో దేశ ఖ్యాతి లభించడం నిజంగా అభినందనీయం అన్నారు. ఇంతటి ప్రముఖ ఆలయం మన ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఉండటం మనందరి అదృష్టం అన్నారు. అన్నవరం ప్రసాదం నిజంగా మానవమాత్రులకు లభించిన అమృతమని ఆమె వర్ణించారు. ఆలయ సిబ్బందిని, పాలక వర్గాన్ని అభినందించారు. ఇంతటి ప్రాముఖ్యత విషయాన్ని ప్రచారం చేసుకోవడంలో దేవస్థానం యాజమాన్యం విఫలమైంది. కనీసం స్థానిక మీడియాకు సైతం విషయాన్ని ప్రచారం నిమిత్తం బట్వాడా చేయలేదు. దేవస్థానానికి పౌర సంబంధాల అధికారి ఉన్నప్పటికీ ఆయన సేవలను పూర్తి స్థాయిలో దేవస్థానం వినియోగించు కోలేక పోతోంది. ఈ కార్యక్రమంలో ఎన్.డి.ఎ. శ్రేణులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# కోరుకొండలో వరి పొలాలను సందర్శించిన ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు

## ముంపు రైతులకు పలు సూచనలు

**కోరుకొండ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఇటీవల కురిసిన వర్షాల కారణంగా కోరుకొండ సబ్ డివిజన్ లోని కోరుకొండ,గోకవరం, సీతానగరం మండలాల్లోని గ్రామాల్లో వరి పంటలకు ఎటువంటి తెగుళ్లు లేవని, పంట ఆరోగ్యంగా ఉన్నదనీ ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు కోఆర్డినేటర్,డా.చల్లా వెంకట నరసింహరావు, ప్రధాన శాస్త్రవేత్త డా. మానుకొండ శ్రీనివాస్ అన్నారు. మంగళ వారం కోరుకొండ మండలంలో కోటి కేశవరం, శ్రీరంగ పట్నం తదితర గ్రామాల్లోని వరి పొలాలను ఎడిఎ బి కే మల్లికార్జునరావు, డిఆర్సి ఏడిఏ ఎస్.జయ రామలక్ష్మి, ఎఒఎ. గౌరీ దేవి,ప్రవీణ్, అభ్యుదయ రైతులు ముంద్రు వీరభద్రరావు, వెంకటరావు, హరిబాబు ఇంకా ప్రకృతి వ్యవసాయ రైతులతో కలిసి సంద ర్శించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డా. నరసింహరావు మాట్లా డుతూ లేదనీ, అక్కడక్కడా పంట మునిగినా, వెంటనే నీరు బయటకు పోయిందనీ, అటువంటి చోట మాగుడు తెగులు కనిపించనదనీ,నివారణకు హెక్సాకోనాజోల్ 2.0 మిలీ. లేదా ప్రోపికోనాజోల్ 1.0 మిలీ లేదా 0.4 గ్రా .ట్రైఫ్లాక్సీ స్ట్రోబిన్ ం టెబ్యూకోనాజోల్ లేదా అజాక్సీస్ట్రోబిన్ ం టెబ్యూ కోనజోల్ 1.5 మి లీ/లీటరు నీటికి కలిపి పిచికారి చేయల న్నారు. వర్షపు నీటినుండి తేరుకొన్న పొలాలలో ఎకరాకు 30 కిలోల పొటాష్ తో పాటు, 20 కిలోల యూరియా వేసు కోవాలన్నారు. ఆకుముడత నివారణకు కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 2.0 గ్రా/లీ. నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. స్వర్ణ, ఎంటియు 1318 వంటి రకాలకు నత్రజని ఎరువును తగ్గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



ఇటీవల వర్షాలవల్ల వరి పంటలపై ఎటువంటి దుష్ప్రభావం

# వినాయకచవితి ఉత్సవాలకు పోలీసు అనుమతులు తప్పనిసరి

## తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ వెల్లడి

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: వినాయక చవితి ఉత్సవాలకు పోలీసు అనుమతులు తప్పనిసరి అని జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ వెల్లడించారు. స్థానిక దిశ పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఉదయం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక పోర్టల్ ద్వారా అనుమతులు సులభతరం చేయడమైనది, ఈ పోర్టల్ ను గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు సద్వినియోగం చేసుకోవాలి.ప్రశాంతమైన వాతావరణంలో అల్లర్లకు, ఘర్షణలకు తావు లేకుండా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి.సాంస్కృతిక కార్యమాల పేరిట అశ్లీల నృత్యాలు, రికార్డింగ్ డ్యాన్సులువంటివి జరిపినట్లయితే కారకులపై తగిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం. నవరాత్రులలో భాగంగా అన్నింటికీ గణేష్ ఉత్సవ కమిటీల వారిదే పూర్తి బాధ్యత. జిల్లాలో ఇప్పటివరకు సుమారు 379 విగ్రహాల ఏర్పాటు నిమిత్తం ఆన్లైన్ అప్లికేషన్లు స్వీకరించడం జరిగింది.

సింగిల్ విండో విధానంతో గణేష్ ఉత్సవాల అనుమతులు:
గణేష్ ఉత్సవ కమిటీలు 7995095800 మొబైల్ నెంబర్ కు వాట్సాప్ ద్వారా హాయి అని మెసేజ్ పంపితే నిరభ్యంతర పత్రం (ఎన్.ఓ.సి)కోసం అనుసరించవలసిన ప్రక్రియ మొత్తం వాట్సాప్ ద్వారా ప్రజల యొక్క మొబైల్ ఫోన్ కు వస్తుంది. ఆ తరువాత ఉత్సవ కమిటీలు %స్ముఖఅవంస్త్రబ్ఖిఇ.అవ్% అనే వెబ్ సైట్ నందు గణేష్ మంటపం ఏర్పాటు చేయదలచిన కమిటీ సభ్యుల వివరాలు, మంటపం ఏర్పాటు చేయు ప్రదేశం, ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, మండపం ఎత్తు, విగ్రహ ప్రతిష్ట ఏ రోజు జరుగుతుంది, నిమజ్జనం ఎక్కడ ఏ సమయంలో చేస్తారు, ఏ వాహనం ద్వారా నిమజ్జనం చేస్తారు వంటి వివరాలను నమోదు చేసి దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ (ఎస్ హెచ్ ఓ) కి వెళ్తుంది. ఎస్.హెచ్.ఓ ఆధ్వర్యంలో పురపాలక శాఖ, అగ్నిమాపక శాఖ మరియు విద్యుత్ శాఖల సిబ్బంది ఒక బృందంలా ఏర్పడి మండపం ఏర్పాటు చేయు ప్రదేశమును సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి సానుకూలంగా ఉంటె క్యూ.ఆర్ కోడ్ తో కూడిన నిరభ్యంతర పత్రం జారీ చేస్తారు మరియు అనుమతికి అవసరమైన రుసుము వివరాలు తెలియచేస్తారు. నిర్వాహకులు వారికి దగ్గరలో ఉన్న మీ సేవా కేంద్రం లో తగిన రుసుము చెల్లించి రశీదును వెబ్ సైట్ లో అప్లోడ్ చేసిన తర్వాత ఎస్.హెచ్.ఓ వాటిని పరిశీలించి వెంటనే నిరభ్యంతర పత్రమును జారీ చేస్తారు. ఈ నిరభ్యంతర పత్రాన్ని ప్రింట్ తీసి గణేష్ మండపంలో ఉంచాలి. పోలీస్ వారు సందర్శన సమయంలో క్యూ.ఆర్ కోడ్ ని స్కాన్ చేసి తనిఖీ చేస్తారు.



గణేష్ ఉత్సవ కమిటీలు తప్పక పాటించవలసిన నిబంధనలు తీసుకోవలసిన జాగ్రత్తలు: పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయా ప్రాంతాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఉత్సవాలు నిర్వహించ దలచినవారు ముందస్తుగా కమిటీని ఏర్పాటు చేసుకోవాలి. ఆ కమిటీ వారిదే పూర్తి బాధ్యత అని గుర్తించాలి. పబ్లిక్ ప్రదేశాలు లో విగ్రహాలు ఏర్పాటు చేయువారు పంచాయతీ వారి అనుమతి తీసుకోవాలి. సొంత స్థలాలలో గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసే వాళ్ళు అట్టి స్థలానికి సంబంధించిన యజమాని అనుమతి తప్పనిసరిగా పొందవలెను. విగ్రహాల ఎత్తు 5 అడుగుల కి మించి ఉండరాదు. విగ్రహాలు ఏర్పాటు చేయు ప్రదేశాల లో ప్రజలకు గాని ట్రాఫిక్ కు గాని ఎటువంటి ఆటంకాలు కలుగజేయరాదు. పోలీస్ స్టేషన్ ద్వారా సంబంధిత డి.ఎస్.పి వద్ద అనుమతి తీసుకుని మాత్రమే మైక్ లు, సౌండ్ బాక్స్లు వంటివి పెట్టుకోవాలి. ప్రజలు ఎవరూ ఇబ్బంది పడకుండా సౌండ్ పెట్టాలి. రాత్రి 10.00 గం ల తర్వాత ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించకూడదు. మండపంలో హుండీలు, విలువైన వస్తువులు పెట్టుకున్న ఏడల వాటి పూర్తి బాధ్యత కమిటీ వారే తీసుకోవాలి. అక్కడ తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. విద్యుత్ కనెక్షన్ నిమిత్తం విద్యుత్ అధికారుల నుండి అనుమతులు తప్పనిసరిగా పొందాలి ఎటువంటి షార్ట్ సర్క్యూట్ లకు తావు ఇవ్వకుండా లైటింగ్ వంటివి పెట్టుకోవాలి. ఇతర మతాల వారికి గానీ వారి ప్రార్ధన మందిరాలు కి గానీ ఇబ్బంది కలుగకుండా చూసుకోవాలి. గతంలో కొన్ని చోట్ల వినాయక ఉత్సవాల సందర్భం గా హింసాత్మక ఘటనలు కొట్లాటలు జరిగినవి. విభేదాలకు చోటివ్వకుండా శాంతి కమిటీ లు ఏర్పాటు చేసుకోవాలి. బలవంతం గా ఎవరయినా చందాలు వసూలు చేస్తే చట్ట ప్రకారం 308(2), 308(5)బి ఎం ఎస్ గా కేసు నమోదు చేసి చర్యలు తీసుకోబడును. మండపానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా క్యూ లైన్ లు, బారికేడ్ లు వంటివి ముందుగానే పెట్టుకోవాలి. ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా ఉత్సవాలకు సంబంధించి ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలకు, బ్యానర్లకు ఉత్సవ కమిటీ వారే వాటిని తొలగించేంతవరకు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది. గ్రామాలలో వివిధ కూడళ్ళ వద్ద మండపాలను ఏర్పాటు చేసుకుంటున్నామని పోలీసు వారికి తప్పనిసరిగా తెలియజేసి పై నియమాలు అన్నీ తప్పకుండా పాటిస్తామని నోటరీ చేసి సంబంధిత పోలీస్ స్టేషన్ లో ఇవ్వాలి.

**నిమజ్జనం ఊరేగింపు సమయంలో పాటించవలసిన నియమాలు :**
ఊరేగింపు తేదీ ముందుగానే పోలీస్ వారికి తెలియజేసి ఊరేగంపు లో ఉపయోగించే వాహనాల, డ్రైవర్ల రికార్డులు, ఆధార్ కాఫీలు పోలీస్ వారికి ఇవ్వవలెను. ఊరేగింపు సమయంలో, నిమజ్జనం చెయ్యడానికి వెళ్ళు సమయంలో మద్యం వంటివి సేవించడం, శాంతి భద్రతలుకి భంగం కలిగించడం వంటివి చెయ్యరాదు అటువంటి వారిని గుర్తించి వారిపై తగు చర్యలు తీసుకోబడును. ఊరేగింపు సమయంలో ఇతర కుల, మత వర్గాలకు గాని మరియు రాజకీయ పార్టీలకు గాని సంబంధించి నినాదాలు చేయడం ప్లకార్డులు, బ్యానర్లు వంటివి ప్రదర్శించడం చేయకూడదు. మహిళలు చిన్నపిల్లలు మరియు వృద్ధులు నిమజ్జనానికి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఊరేగింపు మంచి కండిషన్ లో ఉన్న వాహనాలను మాత్రమే ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసుకోవాలి. నిమజ్జనం ఊరేగింపు సమయంలో రంగుల చల్లడం బాణాసంచా పేల్చడం వంటివి చేయరాదు. మద్యం లేదా మరి ఏ విధమైన ఇతర మత్తుపానీయాలు గాని సేవించి నిమజ్జన ఊరేగింపులో పాల్గొన రాదు. ఉల్లంఘించిన ఎడల అట్టి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొనబడతాయి. విగ్రహ నిమజ్జనం అధికారులు నియమించిన వాలంటీర్లు లేదా స్విమ్మర్లు ద్వారా మాత్రమే చేయించబడును. విగ్రహంతో పాటు అవసరమగు కమిటీ వారిని మాత్రమే లోపలికి అనుమతించబడును. నిమజ్జన ప్రదేశంలో సంబంధిత అధికారుల సూచనలు తప్పక పాటించాలి. అవసరమైన సందర్భాలలో ఈ క్రింది ఫోన్ నెంబర్ కి డైల్ చెయ్యండి :
1) 91548 80083 (వాట్సాప్ నెంబర్)
2) 0883 2441480 సంప్రదించాలన్నారు.



## గాయపడిన బాలికకు సి.సి.యమ్
# చారిటబుల్ ట్రస్టు దాతృత్వం

## ఆర్థిక సహాయం అందజేత

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :**
సి.సి.యమ్ చారిటబుల్ ట్రస్టు రాజమండ్రి వారి ఆధ్వర్యంలో పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం ఎల్ అండ్ టి కాలనీలో నివాస ముంటున్న ఒక నిరుపేద కుటుంబానికి చెందిన వాడపాటి మురళి, కుమారి దంపతులు,విరి కుమార్తె నీలిమ 14 సంవత్సరాలు ఆగష్టు 5న తెల్లవారుజామున గ్యాస్ లీకై, గ్యాస్ లిక్విడ్ ఇంటిలోపల అంతా ఆవరించింది. నీలిమ తండ్రి తెల్లవారుజామున లైట్ వేయడంతో ఇంట్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి నీలిమ తల్లిదండ్రులు ప్రమాదవశాత్తు మంటల్లో చిక్కుకుని అక్కడికక్కడే మరణించారు.నీలిమ సగం వరకు కాలిన గాయాలతో తాడేపల్లిగూడెం ప్రభుత్వ హాస్పటల్లో చికిత్స పొందుతుంది. విషయం తెలుసుకున్న సి.సి.యమ్ చారిటబుల్ ట్రస్టు నిర్వాహకుడు డా.ద్వారపూడి శ్రీను స్వయంగా వెళ్లి పరా మర్శించారు. నీలిమ వైద్యం మరియు పోషణ నిమిత్తం సి.సి.యమ్ చారిటబుల్ ట్రస్టు ద్వారా 10 వేలు సహాయం అందజేశారు. ఈ సందర్భంగా డా.ద్వారపూడి శ్రీను మాట్లాడుతూ అగ్నిప్రమాదంలో గాయాలుపాలైన నీలిమ త్వరగా కోలుకోని, ఆరోగ్యంతో ఉండాలని ఆ దేవుడిని కోరుతున్నాను. మా ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం ఎవరైనా చేయాలనుకుంటే 9912298474 నెంబరుకి ఆర్థిక సహాయం పంపించి తెలియజేయాలన్నారు ట్రస్టుకు సహాయం చేసిన వారు జాన్ వెస్లీ, ట్రస్టు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పాస్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ సి.సి.యమ్ చారిటబుల్ ట్రస్టు ద్వారా సహాయం చేయడం చాల ఆనందంగా ఉన్నారు. దాతలు ముందుకొచ్చి సహాయం చేయాలని వారు కోరారు.


## ఆదిత్యలో విద్యార్థినుల భద్రతకు
# అవగాహన సదస్సు




**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :**
స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. మరియు యూత్ రెడ్ క్రాస్ కు చెందిన 200 మంది వాలంటీర్లతో గుడ్లవల్లేరు హాస్టల్ లో జరిగిన సంఘటన వలన విద్యార్థినులకు స్వీయ రక్షణకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి!? అది హాస్టల్ అయిన,కళాశాలైన లేక మిగిలిన చోట్లలోనైనా తమ భద్రతకు తమపై జరిగే నిఘా వేసే, కెమెరా కన్నులు చేసే దుశ్చర్యల నుండి తమను తాము కాపాడుకోవడానికి అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. దుర్మార్గుల లైంగిక వేధింపుల నుండిల, దాడులనుండి ఎలా తప్పించుకోవాలి!? వంటి అనేక విషయాల గురించి ఈ అవగాహన సదస్సులో ముచ్చటించారు.డాక్టర్ జి.వి.ఎస్.నాగేశ్వరరావు డాక్టర్ బి హెచ్.వి.రమాదేవి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని దిశ పోలీస్ స్టేషన్ కు చెందిన సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.మంగాదేవి,ఎస్సై పి.నాగరత్నం, ఎస్సై పి.నారాయణమ్మ, ఎస్సై పి.డి లక్ష్మీ ప్రసన్న పాల్గొని తమ స్ఫూర్తివంతమైన మాటలతో విద్యార్థినీ విద్యార్థుల్లో ధైర్యాన్ని నెలకొల్పారు. ఇటువంటి అవగాహన సదస్సులు విద్యార్థులకు ధైర్యాన్ని స్ఫూర్తిని ఇస్తాయని ప్రిన్సిపాల్ ఎస్.కె.ఎన్.రెహమాన్ తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని డాక్టర్ జి.వి.ఎస్. నాగేశ్వరరావు ప్రారంభించగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.మహేశ్వరి వందన సమర్పణ చేశారు.


## మత్స్యకారులు
# జీవన విధానంపై ఆరా

## జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్




**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :**
ఫిష్ ల్యాండింగ్ కేంద్రాలలోని మౌలిక వసతుల వివరాలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ అధి కారులను ఆదేశించారు. మంగళ వారం మధ్యాహ్నం అమలాపురం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మత్స్య శాఖ పై సమీక్షించారు. జిల్లాలో నదులు కాలువలు సముద్రాలలో ఎంతమంది మత్స్యకారులు చేపల వేట చేస్తూ జీవనం సాగిస్తున్నారో తెలపాలన్నారు. సముద్రం లోపల వేటకి వెళ్లేటప్పుడు బాహ్య ప్రపంచంతో ఎలా కమ్యూనికేట్ అవుతున్నారు అని ఆరా తీశారు. భైరవపాలెం బలుసుతిప్ప కొత్తపాలెం ఓడలరేవు వాసాల తిప్ప అంతర్వేదిపాలెం కరవాక లోని ఫిష్ లాండింగ్ కేంద్రాలలో జెట్టీలు, వేలం పాట హాలు, వల మరమ్మత్తు చేసుకునే హాలులు, చేపల స్టోరేజీ గదులు లాంటి మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. ఆయా కేంద్రాలలో సంబంధిత మౌలిక సదుపాయాల పూర్తి వివరాలు సమర్పించాలన్నారు. ఫిష్ ల్యాండింగ్ కేంద్రాల నుంచి చేపలను ఏ ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు, జిల్లాలో ఉన్న ఫిష్ ప్రాసెసింగ్ కేంద్రాల వివరాలను సమర్పించాలన్నారు.జిల్లాలో సుమారు 36 వేల ఎకరాలు ఆక్వా కల్చర్ కింద సాగు జరుగుతోందని అందులో 28 వేల ఎకరాలు ఆక్వా జోన్లో ఉన్నాయని అధికారులు కలెక్టర్కు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి ఎన్ శ్రీనివాస్, మత్స్యశాఖ ఏడీలు, ఎఫ్ డి ఓ లు, విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ కాశీ అన్నపూర్ణాదేవి సేవా సంస్థ
## 2వ వార్షికోత్సవ వేడుకలో ఎమ్మెల్యే సత్యానందరావు



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:** రావులపాలెంలో శ్రీ కాశీ అన్నపూర్ణాదేవి సేవా సంస్థ రెండవ వార్షికోత్సవ వేడుకలో కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంస్థ వారు ఏర్పాటు చేసిన నిత్యావసర సరుకుల కిట్లను సత్యానందరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం సేవా సంస్థ ఆధ్వర్యంలో సత్యానందరావుకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ చిలువూరి సతీష్ రాజు, గుత్తుల పట్టాభి రామారావు, పడాల బుల్లి కొండారెడ్డి, మాధవి, సత్యనారాయణ రెడ్డి, వెలగల సతీష్‌రెడ్డి, సోమిరెడ్డి కొవ్వూరి సుధాకర్ రెడ్డి, వేణు శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వరద సహాయ చర్యల కోసం
## తెదేపా నాయకులు రూ.25 వేల విరాళం



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** సీతానగరం మండలం మునికూడలి గ్రామానికి తెలుగుదేశం పార్టీకి చెందిన గ్రామ నాయకులు 25,000 రూపాయలు వరద సహాయ చర్యలు కోసం రాజానగరం నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ మరియు రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకట రమణ చౌదరికి అందజేసారు. బొడ్డు వెంకటరమణ చౌదరి రాజానగరం నియోజకవర్గం నాయకులు కార్యకర్తలతో కలిసి విజయవాడలో వరద సహాయక చర్యలలో పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
### వైద్య సిబ్బంది




**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** భారీ వర్షాల కారణంగా వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బంది కోరారు. సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామంలో వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకొని వ్యాధుల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. అనంతరం పిహెచ్సిలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వచ్చిన రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. అనారోగ్య సమస్యలు వస్తే వెంటనే డాక్టర్ను సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి రత్న కుమారి, ఏ ఎన్ యం పద్మజ్యోతి, ఆశాలు వెంకటలక్ష్మి, మేరీకుమారి తదితరులు పాల్గొన్నారు.

## సామాజికవేత్త శ్రీ కిరణ్‌కి డాక్టరేట్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** నేషనల్ నింబుల్ హ్యూమన్ రైట్ ఫౌండేషన్(ఎన్ ఎన్ హెచ్ ఆర్ ఎఫ్) ఆధ్వర్యంలో సోషల్ వర్క్‌లో విశిష్ట సేవలు అందించిన రాజమండ్రికి చెందిన ప్రముఖ సామాజికవేత్త కొక్కిరి వినయ శ్రీ కిరణ్ కి డాక్టరేట్ అవార్డును సోమవారం భద్రాచలంలో ప్రదానం చేశారు. వివిధ సామాజిక రాజకీయ రంగాలలో చేసిన విశిష్ట సేవలను గుర్తించి, వారు సమాజానికి చేసిన మెడికల్ క్యాంప్స్ మోటివేటెడ్ క్యాంప్స్ ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ రూరల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ఇలా వివిధ రంగాలలో అనేకమైన సేవా కార్యక్రమాలను గుర్తించి, దక్షిణాసియాకు చెందిన ఈ సంస్థ భారతదేశానికి సంబంధించి కొంతమంది ముఖ్యులను ఎంపిక చేసి, డాక్టరేట్ అవార్డు అందజేశారు. శ్రీ కిరణ్ కి డాక్టరేట్ అవార్డు రావడం పట్ల పలువురు ప్రముఖులు కొనియాడారు. దీని ద్వారా మరింత ఎక్కువ సేవా కార్యక్రమాలు సమాజానికి చేయడానికి అవకాశం కలుగుతుందని ఆకాంక్షించారు.

# వరద బాధితులకు పెట్రోలియం డీలర్స్ చేయూత

- రాజమండ్రి నుండి ఆహార పొట్లాలు, మంచినీరు పంపిణీ
- దాతలు స్పందించాలని గన్ని పిలుపు




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** విజయవాడ వరద బాధితులకు తూర్పుగోదావరి జిల్లా పెట్రోలియం డీలర్స్ అండగా నిలిచారు. ప్రభుత్వ సహాయక చర్యలతో పాటు సామాజిక బాధ్యతగా వారి అసోసియేషన్ ద్వారా 5 వేల ఆహార పొట్లాలను మంగళవారం విజయవాడకు పంపారు. జిల్లా కలెక్టర్ పిలుపు మేరకు అసోసియేషన్ ద్వారా కంబాలచెరువు వద్ద గల స్వతంత్ర పెట్రోల్ బంకు వద్ద అసోసియేషన్ పెద్దలు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ ఆహార పొట్లాల వ్యాన్‌కు జెండా ఊపి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యం వలన నీట మునిగిన విజయవాడ ప్రజలు నిరాశ్రయులుగా ఆర్తనాదాలు పెడుతున్నారని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబనాయుడు స్వయంగా రంగంలోకి దిగి నీట మునిగిన ప్రాంతాల్లోకి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారని, పగలనక, రాత్రనక అక్కడే ఉంటూ ప్రజలకు అన్ని సదుపాయాలు సమకూర్చుతున్నారని అన్నారు. అయితే ఇప్పుడు డబ్బు సమస్య కాదని, నిరాశ్రయులుగా ఉన్న ప్రజలకు ఆహారం అవసరమని గుర్తించి పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ ద్వారా ఆహార పొట్లాలు, మంచినీరు పంపించామన్నారు. ఇలాంటి సమయంలో దాతలు, వదాన్యులు స్పందించి సహాయం అందించాలని గన్ని కృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో పెట్రోలియం డీలర్స్ మహీంద్రబాబు, కర్రి సూర్యనారాయణ రెడ్డి, రఘురాం, దుర్గారావు, నేమాని పట్టాభి, తెలుగుదేశం పార్టీ నాయకులు జక్కంపూడి అర్జున్, ఆదారి లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపుతో
# వరద బాధితులకు అండగా రాజానగరం ఎమ్మెల్యే బత్తుల



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** కష్టం వచ్చినప్పుడు నేనున్నానంటూ స్పందించే నాయకుడు బలరాముడు. తన ఆరాధ్య దైవం, జనసేనని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు సోమవారం హుటాహుటిన విజయవాడ బయలుదేరి వెళ్లారు. ముంపు ప్రాంతాల్లో పర్యటించి తీవ్రంగా చలించిపోయారు. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు నీట మునిగిన విజయవాడ లోని కొత్త రాజ రాజేశ్వరి నగర్, అయోధ్య నగర్ , సింగ్ నగర్ ప్రాంతాల్లో రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తన సతీమణి వెంకటలక్ష్మి కలిసి పర్యటించారు. రాజానగరం నియోజకవర్గం నుంచి 5000 బిర్యానీ ప్యాకెట్లను, మరో 5000 వాటర్ బాటిల్లను ముంపు ప్రాంతాల్లోని ప్రజలకు పంచిపెట్టారు. వారి కష్టాలను స్వయంగా అడిగి తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు. కూటమి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని బలరామకృష్ణ పేర్కొన్నారు. ఏ ఒక్కరూ ధైర్యాన్ని కోల్పోవద్దని ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు మానసికంగా దృఢంగా నిలబడాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారధ్యంలో అన్ని విధాలుగా బాధితులను ఆదుకునే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం బాధితులకు పూర్తిగా న్యాయం చేసేందుకు కృషి చేస్తుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రాజానగరం ఎన్డీఏ నాయకులు, బలరామకృష్ణ గారి అభిమానులు పాల్గొన్నారు..

## ఎల్ఐసిలో చిత్రలేఖనం, క్విజ్ పోటీలు 6 తారీఖున బహుమతి ప్రదానం

- చిన్నారుల్లో ప్రతిభను వెలికి తీయడమే పోటీల లక్ష్యం
- సీనియర్ డివిజనల్ మేనేజర్ కే సంధ్యారాణి




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** జీవిత బీమా వారోత్సవాల సందర్భంగా పాఠశాలల విద్యార్థులకు చిత్రలేఖనం, పాటల పోటీలను నిర్వహించారు. అలాగే కళాశాలల విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించినట్లు సీనియర్ డివిజనల్ మేనేజర్ కే సంధ్యారాణి తెలిపారు. భారతదేశంలో 40 కోట్ల మందికి జీవిత బీమా అందిస్తూ నమ్మకమైన సంస్థగా ఎల్.ఐ.సి పేరుగాంచిందని సంధ్యారాణి సందర్భంగా తెలిపారు. జీవిత బీమా వారోత్సవాలు సందర్భంగా వారం రోజులు పాటు జరిగే వివిధ కార్యక్రమాల్లో అన్ని వర్గాలను భాగస్వామ్యం చేస్తున్నట్లు సంధ్యారాణి అన్నారు. రాజమహేంద్రవరం నగరంలోని 55 పాఠశాలల నుండి విద్యార్థినీ విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ చిన్నారులలోని ప్రతిభావంతులను వెలికి తీయడానికి ప్రతి ఏటా భీమా వారోత్సవాలు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్మాతగా ప్రముఖ చిత్రకారుడు బాపిరాజు క్విజ్ నిర్వాకుడిగా కోదండరామ్, పాటల పోటీ న్యాయ నిర్మాతలుగా సిరీస్, సుబ్బలక్ష్మి, భానుమతి రమాదేవి, రాజ్యం, తదితరులు పోటీలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ సత్యనారాయణ సాహూ, ఇతర మేనేజర్లు ఏవీఎస్ఆర్కే ప్రసాద్, ఎం శ్రీనివాసరావు, ఎంవీఎస్ మూర్తి ,ఎస్ గన్నెయ్య, జీవిత బీమా సంస్థ సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లాలోని సీతానగరం పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ ఐ.పీ.ఎస్



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఐ.పీ.ఎస్ సీతానగరం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ తనిఖీ నిమిత్తం విచ్చేసిన తూర్పుగోదావరి జిల్లా ఎస్పీకి, కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై.సత్య కిషోర్ మరియు సీతానగరం ఎస్సై డి.రామ్ కుమార్ ఘనస్వాగతం పలికారు. ఈ తనిఖీలలో భాగంగా పోలీస్‌స్టేషన్ చుట్టుపక్కల పరిసరాలను, రిసెప్షన్ కౌంటర్ మరియు స్టేషన్లో గల వివిధ రికార్డులను పరిశీలించి, నమోదైన కేసులపై ఆరా తీసారు. అనంతరం కేసులకు సంబంధించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లో పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, శాంతి భద్రతలకు భంగం కలగకుండా ప్రతి ఒక్కరూ విధులు నిర్వర్తించాలని, అలాగే మద్యం, గంజాయి, నాటుసారా అక్రమ రవాణను నియంత్రించాలని సూచించారు. ఎన్ఫోర్స్మెంట్ వర్క్‌ని పెంచాలని అన్నారు. సిబ్బందితో ఎస్పీ ముఖాముఖి మాట్లాడుతూ సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ తనిఖీలలో ఇంచార్జ్ డి.ఎస్.పి( నార్త్ జోన్) కదలి వెంకటేశ్వరరావు, ఇన్స్పెక్టర్ (ఎస్.బి) ఏ.శ్రీనివాసరావు, కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై. సత్య కిషోర్, సీతానగరం ఎస్సై డి.రామ్‌కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో ఉచిత వైద్య శిబిరం

- ఉచితంగా మందులు పంపిణీ




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక రాజేంద్రనగర్ గజ్జాలమ్మ గుడివీధిలో సీజనల్ వ్యాధులపై ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు పరిశీలించి అవగాహన కల్పించారు. డాక్టర్ రాజీవ్, కంబాలపేట యూపీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ మల్లాది కృష్ణ అనూహ్య లు పాల్గొని వైద్య సేవలందించారు. ఉచితంగా మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ డీడీ భవానీ, ఏఎన్ఎమ్‌లు శేషకుమారీ, సంధ్య, ఆశావాలంటీర్స్ హవీల కుమారి, మహారాణి, రమాదేవి తదితరులు సహకరించారు.

## బిజెపితోనే దేశాభివృద్ధి..
### సభ్యత్వం నమోదు కార్యక్రమం...



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** మండపేటలో బిజెపి సభ్యత్వ కార్యక్రమం పట్టణ బిజెపి అధ్యక్షులు మద్దుల సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి పదాధికారి కర్రీ చిట్టిబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం. సభ్యత్వ కో కన్వీనర్ ఇన్చార్జి కోన సత్యనారాయణ, నియోజక వర్గ బీజీపీ ఇన్చార్జి కోటిపల్లి సాయిరాం, లొల్ల సర్పంచ్ చాత్రాతి జానకి రాంబాబు, ఆరేటి శ్రీకృష్ణలు పాల్గొన్నారు. సభ్యత్వ కార్యక్రమం ప్రారంభించారు. 8800002024 నెంబర్‌కి కాల్ చేసి నమోదు చేసుకుని భారతీయ జనతా పార్టీ సభ్యులుగా చేరాలని కోరారు.

### చిన కొండేపూడిలో
## ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాం



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం చిన కొండేపూడి పిహెచ్సి లో ప్రభుత్వ వైద్యాధికారి ఎన్ రాజు ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాం జరిగింది. డెంగ్యూ మలేరియా ప్రభలే ప్రమాదం ఉందని ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని డాక్టర్ల సలహా మేరకు నడుచుకోవాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. వచ్చిన రోగులను పరీక్షించారు. బీపీ షుగర్ మొదలగు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి ఎన్ రాజు, ఎం ఎల్ హెచ్ పి దుర్గ, ఏఎన్ఎం కృష్ణవేణి, ఆశాలు సీత, ఆశాజ్యోతి, లక్ష్మీ, హెచ్ అసిస్టెంట్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### ఆశా వర్కర్స్ జీతాలు పెంచాలని
## వైద్య అధికారులకు వినతిపత్రం

ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఆశా వర్కర్స్ జీతాలు పెంచాలి





**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్:** రామచంద్రపురం ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లో అన్ని పీహెచ్ ల వద్ద ధర్నాలు చేసి వైద్యాధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఆశా వర్కర్లకు వేతనాలు పెంచాలని 2024 ఫిబ్రవరి 9న ప్రభుత్వం ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ మరియు సీఐటీయూ రాష్ట్ర ప్రతినిధి వర్గంతో జరిపిన చర్చిల్లో కుదిరిన ఒప్పందాలు జీవోలు మరియు సర్క్యులర్ వెంటనే విడుదల చేయాలని కోరుతూ డిమాండ్. ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ నాయకులు సుభాషిణి,దేవి మాట్లాడుతూ ఆశా వర్కర్లకు వేతనాలు పెంచాలని,ఆశ వర్కర్స్ సమస్యలపై కుటుంబ సంక్షేమ శాఖ రాష్ట్ర ప్రతినిధుల వర్గంతో జరిపిన ఒప్పంద జీవోలను వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల నేపథ్యంలో ఆశా వర్కర్లకు విడుదల చేయవలసిన ఒప్పంద జివోలను తాత్కాలికంగా నిలుపేదల చేసినవి వెంటనే విడుదల చేయాలని,పని భారంతో అల్లాడుచున్న ఆశ వర్కర్స్ సమస్యలపై సార్వత్రిక ఎన్నికల రిత్యా ఆగిన జాయింట్ మీటింగ్ ను వెయ్యాలని,ఫీల్డ్ వర్క్ ,సెంటర్ వర్క, అదనపు వర్కులు తగ్గించాలని,పనిచేయని సెల్ ఫోన్ల తీసుకుని నాణ్యత గల సెల్ ఫోన్స్ ఇవ్వాలని,60 సంవత్సరాలు వచ్చిన ఆశ వర్కర్ ని 62 సంవత్సరాలకి పెంచిన జీవో వచ్చేవరకు తొలగించరాదని డిమాండ్ చేశారు.

## వరద బాధితుల సహాయ చర్యల్లో పాల్గొనడానికి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గత నాలుగు రోజుల నుండి అమరావతి పరిసర ప్రాంత వాసులు జలదిగ్బంధంలో ఉన్న విషయం పాఠకులకు విధితమే. మంగళవారం తెలుగుదేశం పార్టీ రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో వరద బాధితుల సహాయ చర్యలు పాల్గొనడానికి కోరుకొండ మండలం నుంచి పలువురు తెలుగు తమ్ముళ్లు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బొడ్డు వెంకటరమణ చౌదరి, పలువురు తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలను పండుగ వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి : సీఐ జేమ్స్ రత్న ప్రసాద్

### వినాయక చవితి పందిళ్లుకు అనుమతులు తప్పనిసరి



**కొత్తపేట రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:** రావులపాలెం మండలంలోని 21 గ్రామాల్లో త్వరలో జరగబోయే వినాయక చవితి ఉత్సవాలను పండుగ వాతావరణంలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సీఐ జేమ్స్ రత్న ప్రసాద్ సూచించారు. ఈ ఏడాది చవితి ఉత్సవాల వివరాలను తెలుసుకునేందుకు ప్రభుత్వం సింగిల్ విండో విధానాన్ని అమలు చేసిందని వివరించారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. భక్తి శ్రద్ధలతో ఆనందోత్సవాలు మధ్య నిర్వహించే వినాయక చవితి ఉత్సవాలు వల్ల ఎదుటి వారికి ఇబ్బందులు కలగ కూడదని చెప్పారు. వినాయక చవితి పందిళ్ల ఏర్పాటు కోసం వినాయక ఉత్సవ కమిటీలు %ష్ట్రజూం://స్త్రుఅవంష్ట్రఏయిజ.అవ్% కు గాని ఫోన్ నెంబర్ 7995095800 వాట్సాప్ నంబర్ ను అనుమతి కోసం సంప్రదిస్తే మీ నంబర్ కు వచ్చే లింక్ పై క్లిక్ చేసిన తరువాత మీకు ఓటిపి వస్తుందని వివరించారు. ఆ తరువాత అనుమతి కోరుతూ దరఖాస్తు కోసం గూగుల్ ఫారం ఓపెన్ చేసి అందులో ఉన్న కాలమ్స్ ను పూర్తి చేసిన తర్వాత ఆ దరఖాస్తు ఆధారంగా పోలీసులు విచారణ చేసి సింగిల్ విండో పద్ధతి ప్రకారం అనుమత మంజూరు చేయనున్నట్టు తెలిపారు. పోలీస్ నిబంధనల ప్రకారం ఇచ్చిన అనుమతి క్యూఆర్ కోడ్ పత్రాన్ని. మందిరం ఆవరణంలో అతికించాలని తెలియజేశారు.

## కొత్తపేట రెవెన్యూ డివిజనల్ అధికారిగా పూర్తి అదనపు భాధ్యతలు: ఎస్.సుధాసాగర్



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** భారీ వర్షాలు, ప్రకృతి వైపరీత్యాలు మూలంగా రాష్ట్రంలో సంభవించిన భారీ వర్షాలు & వరదలకు సంబంధించి ముంపు బాధితుల సహాయ పునరావాస చర్యలలో పాల్గొనే నిమిత్తం జిల్లాకలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆర్ మహేష్ కుమార్ వారి ఆదేశాల మేరకు రెవెన్యూ డివిజనల్ అధికారి, కొత్త పేట వారితో పాటు వారి డివిజన్ పరిధిలోని 3 తహశీల్దార్‌లకు డిప్యుటేషన్ జారీ చేయబడింది. ఈ మేరకు ఈ నెల మూడో తేదీ మంగళవారం ఎస్.సుధా సాగర్, రెవెన్యూ డివిజనల్ అధికారి, రామచంద్రపురం వారు కొత్తపేట రెవెన్యూ డివిజనల్ అధికారిగా పూర్తి అదనపు భాధ్య తలు తీసుకోవటం జరిగినదిని రామచంద్రపురం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయ అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నది.

## పడాలను పరామర్శించిన టికే విశ్వేశ్వరరెడ్డి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గత మూడు రోజులుగా హార్ట్ స్ట్రోక్ (రెండు వాల్స్ మూసుకుపోయాయి), అలాగే కాలుకు పుండు వేసి శాస్త్ర చికిత్స నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వాసుపత్రిలో జాయిన్ అయిన జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, తూర్పుగోదావరి జిల్లా అరసం అధ్యక్షులు పడాల వీరభద్రరావును రాజమహేంద్రి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్, తూర్పుగోదావరి జిల్లా అరసం గౌరవ సలహాదారులు డాక్టర్ టి.కే విశ్వేశ్వరరెడ్డి మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పడాల వీరభద్రరావును పరామర్శించి, హృద్రోగ నిపుణులు డాక్టర్ చంద్రశేఖరరావును సంప్రదించి మెరుగైన వైద్యం అందించాలని తెలియజేశారు.

# సీజనల్ అంటూ వ్యాధులపై జిల్లా వైద్యశాఖ అధికారి అవగాహన కార్యక్రమం

- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ ప్రజలకు పిలుపు
- మెడికల్ క్యాంప్ నిర్వహించి మందులు పంపిణీ చేసిన జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు పడి వరదలు ముంచిత్తుతున్న తరుణంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ కే.వెంకటేశ్వరరావు ప్రజలకు సూచించారు. మంగళవారం రాజమహేంద్రవరం తాడితోటలోని అంబేద్కర్ నగర్ యు పి హెచ్ సి పరిధిలో ఉన్న సచివాలయాలు దానవై పేట జాంపేట 1 మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బొడ్డేటి అశోక్ కుమార్, హెచ్‌విఎంఎస్‌ఎస్.కుమారి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అవగాహ న కలిగి ఉండాలని కోరారు. పరిసరాల పరిశుభ్రంగా ఉంచు కోవాలన్నారు. ప్రతి ఒక్కరూ త్రాగునీటిని కాచి వడపోసి చల్లారిన తర్వాత మాత్రమే మంచినీటిని త్రాగాలన్నారు. ప్రతిరోజు ఇంటిలో అప్పటికప్పు డు తయారు చేసినటువంటి ఆహారమును మాత్రమే భుజించా లని సూచించారు. ఇంటిలో దోమలు కానీ ఈగలు కానీ మరి మరి ఏ క్రిమి కీటకాలు లేకుండా ఇంటిని శుభ్రముగా ఉంచు కొవాలన్నారు. ఇంటిలో వృద్ధులు గాని, చిన్న పిల్లలు గాని, మరియు గర్భిణీ స్త్రీలు గాని, బాలింతలు గాని ఉన్న వారు చల్లటి గాలిలో కానీ, మరియు వానలోకాని, తడవ కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొ న్నారు. ఇంటిలో గాని మీ చుట్టు పక్కల వారికి గాని ఎవరికైనా జ్వరముగాని వాంతులు కానీ విరేచనములు కానీ, ఏ ఇతర సమస్య వచ్చిన వెంటనే స్థానిక ముగా ఉన్న ఆశా కార్యకర్తకు గాని, ఏఎన్ఎం నాకు గాని, మరియు ఎం.ఎల్. హెచ్.పి వారికి గాని వెంటనే తప్పకుండా సమాచారంను అందించాలని కోరారు. ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్య ఉన్న దగ్గరలోని పీహెచ్ సి లేక యుహెచ్ సి లేక ఇతర ప్రభుత్వ వైద్యశాల కానీ సమాచారం ఇచ్చి మీ యొక్క ఆరోగ్యం కాపాడు కోవాలి అవగాహన కల్పించారు. మెడికల్ క్యాంపులో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బొడ్డేటి. అశోక్‌కుమార్, హెచ్ వి.ఎం.ఎస్.ఎస్. కుమారి, ఏ.ఎన్. ఎం.లు కే.రత్నం, పీకే.రత్నం, ఆశాలు ఓదురి మార్త, పోసుపో శ్యామల, ఎం దుర్గా తదితరులు పాల్గొన్నారు.

# వరదలు, భారీ వర్షాల ముంపు బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

- లక్షల ఎకరాల్లో వంటలకి తీవ్ర నష్టం - ఆహారం, మంచినీరు, మందులు అందించాలి
- సిపిఐ (ఎమ్ ఎల్) న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి ఎస్.కిరణ్‌కుమార్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్రంలో ముఖ్యంగా కోస్తా జిల్లాల్లో భారీగా కురిసిన వర్షాలు వల్ల పలు గ్రామాలు, పట్టణాలు పరదలు వచ్చి ముంపునకు గురై ప్రజలు తీవ్ర ఇక్కట్ల పాలయ్యారు. పట్టణాలు, నగరాలు ముఖ్యంగా విజయవాడ నగరం తీవ్ర ముంపునకు గురైంది. ముంపునకు గురైన ప్రాంతాల్లో రవాణా స్థంభించిపోయింది. పలు చోట్ల విద్యుత్ లైన్లు దెబ్బతిని కరెంట్ సరఫరాకు తీవ్ర ఆటంకమై ప్రజలు చీకటిలో మగ్గాల్సి వచ్చింది. ప్రజలకి ఆహారం, మంచి నీళ్ళు అందక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాష్ట్రంలో చాల ప్రాంతాల్లో పంట పొలాలు మునిగిపోయి లక్షల ఎకరాల్లో వంటలకి తీవ్ర నష్టం జరిగింది. పలుచోట్ల ఇళ్ళు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఉదాహరణకు బుడమేరు కట్ట తెగిపోవడంతో విజయవాడ నగరంలో సెంట్రల్, పశ్చిమ నియోజకవర్గాలకు చెందిన సుమారు 15 డివిజన్ల వరద ప్రభావానికి గురయ్యాయి. ముఖ్యంగా పాత రాజేశ్వరి పేట, కొత్త రాజేశ్వరిపేట, జక్కంపూడి కాలనీ దాబాల కొట్టు సెంటర్, పైపుల రోడ్డు, ప్రకాష్నగర్, సుందరయ్య నగర్, మన్న తదితర ప్రాంతాలన్నీ నీటి ప్రవాహంతో మునిగిపోయి ఉన్నాయి. కనీసం మనుషులు బయటకు వచ్చేందుకు కూడా అవవకాశం లేదు. మొగల్రాజపురంలో కొండ చరియలు విరిగి ప్రాణ నష్టం జరిగింది. రాష్ట్ర వ్యాపితంగా ఏడుగురు దుర్మరణం చెందారని వార్తలు వచ్చాయి. తూర్పు నియోజకవర్గంలోని కృష్ణలంక, రాణిగారి తోట, రామలింగేశ్వరనగర్లు కూడా కృష్ణ నది వరద ప్రవాహంతో మునిగిపోయాయి, ముంపుకి గురైన ప్రాంతాల్లో శ్రమజీవులు ఎక్కువగా నివసిస్తున్నారు. బుర్లు, అనేక వాహనాలు ముఖ్యంగా ద్విచక్ర వాహ నాలు, ఆటోలు, మినీ వేన్లు దెబ్బతిన్న కారణంగా వారి జీవనోపాధికి తీవ్ర ఇబ్బంది ఎదురైంది. నిన్న రాత్రి వరకు ప్రభుత్వ సహా యం అందలేదు. ఈరోజు ఆహారం, మందు లు అందిస్తామని ముఖ్యమంత్రి తీరిగ్గా ప్రకటించారు. తీసుకోవాల్సిన తక్షణ చర్యల కంటే అర్భాటపు ప్రకటనలతోనే సరిపుచ్చే ధోరణితో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ఇప్పటికైనా యుద్ధ ప్రాతిపదికన తీవ్ర దెబ్బ తిన్న ప్రజలకు తక్షణం ఆహారం, మంచినీరు, మందులు అందించాలి. పట్టణాలు, నగరాల లోని కళ్యాణ మండపాలు, కన్వెన్షన్ హాలులను తీసుకొని వరద బాధితులకు సహాయ శిబిరాలను ఏర్పాటు చేయాలి. వరద తొందరగా తగ్గే పరిస్థితి కానరానందున ప్రభుత్వం పెద్దఎత్తున సహాయక చర్యలు చేపట్టి ప్రజలను అన్ని విధాల ఆదుకోవాలి. మృతి చెందిన వారి కుటుంబాలకు 28 లక్షల ర్యూలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలి. ప్రజలకు తక్షణ సహాయంతో పాటు నెల రోజులకు సరిపడ గ్రాసం అందించాలి. తగిన ఆర్థిక సహాయం చేయాలి. వంటలు దెబ్బతిన్న రైతాంగానికి తగిన నష్టపరిహారం అందించి, తిరిగి వంటలు వేయడానికి విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు ఉచితంగా ఇవ్వాలి. దెబ్బతిన్న ఇళ్ళకు తగిన పరిహారం చెల్లించాలి, ఉపాధి దెబ్బతిన్న దిన కూలీలు, తోపుడు బళ్ళు, ఆటోలు నడిపే పేదలకు తక్షణ సాయం క్రింద 10 వేల రూ.లు అందించాలి. వాహనాల మరమ్మత్తులకు 50 వేల రూ.లు ఇవ్వాలి.

# శ్రీ కాశీ అన్నపూర్ణ సేవా పురస్కారాన్ని అందుకున్న శ్యామ్ జాదుగర్ మ్యాజిక్ ఫ్యామిలీ



**కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్:** ర్యాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామానికి చెందిన శ్యామ్ జాదుగర్ మెగా మ్యాజిక్ ఫ్యామిలీ రావుల పాలెం రెడ్డి కళ్యాణ మండపంలో శ్రీ కాశీ అన్నపూర్ణ సేవా సమితి వారి సేవా పుర స్కారాన్ని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు, రాష్ట్ర తెలుగు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఆకుల రామ కృష్ణ చేతుల మీదుగా అందుకున్నారు.

# పోలీస్ నిబంధనల ప్రకారం ఇచ్చిన అనుమతి క్యూఆర్ కోడ్ పత్రాన్ని మందిరం ఆవరణంలో అతికించాలి

### వినాయక చవితి పందిళ్లుకు అనుమతులు తప్పనిసరి ఎస్ఐ ఎం.అశోక్



**కొత్తపేట ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆలమూరు మండలంలోని 18 గ్రామాల్లో త్వరలో జరగబోయే వినాయక చవితి ఉత్సవాలను పండుగ వాతావరణంలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపు కోవాలని ఎస్ఐ ఎం.అశోక్ సూచించారు. ఈ ఏడాది చవితి ఉత్సవాల వివరాలను తెలుసుకు నేందుకు ప్రభుత్వం సింగిల్ విండో విధానాన్ని అమలు చేసిందని వివరించారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. భక్తి శ్రద్ధలతో ఆనందోత్సవాలు మధ్య నిర్వహించే వినాయక చవితి ఉత్సవాలు వల్ల ఎదుటి వారికి ఇబ్బందులు కలగ కూడదని చెప్పారు. వినాయక చవితి పందిళ్ల ఏర్పాటు కోసం వినాయక ఉత్సవ కమిటీలు https://ganeshutsav.net కు గాని ఫోన్ నెంబర్ 7995095800 వాట్సాప్ నంబర్ ను అనుమతి కోసం సంప్రదిస్తే మీ నంబర్ కు వచ్చే లింక్ పై క్లిక్ చేసిన తరువాత మీకు ఓటిపి వస్తుందని వివరించారు. ఆ తరువాత అనుమతి కోరుతూ దరఖాస్తు కోసం గూగుల్ ఫారం ఓపెన్ చేసి అందులో ఉన్న కాలమ్స్ ను పూర్తి చేసిన తర్వాత ఆ దరఖాస్తు ఆధారంగా పోలీసులు విచారణ చేసి సింగిల్ విండో పద్ధతి ప్రకారం అనుమతి మంజూరు చేయనున్నట్టు తెలిపారు. పోలీస్ నిబంధనల ప్రకారం ఇచ్చిన అనుమతి క్యూఆర్ కోడ్ పత్రాన్ని మందిరం ఆవరణంలో అతికించాలన్నారు. నిమజ్జనం సమయంలో కమిటీ సభ్యులు జాగ్రత్తలు వహించాలన్నారు. అలాగే అశ్లీల నృత్యాలుగాని నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## వరద బాధితులకు భక్తుల ఆధ్వర్యంలో అన్న పానీయాలు పంపిణీ

- విజయవాడ 5వ వార్డ్ ఇన్చార్జిగా బత్తుల



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** గత నాలుగు రోజుల నుండి విజయవాడ పరిసర ప్రాంత ప్రజలు జలదిగ్బంధంలో చిక్కుకొని అనేక ఇక్కట్లు ఎదుర్కొంటున్న విషయం పాఠకులకు విధితమే. మంగళవారం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సతీమణి బత్తుల వెంకటలక్ష్మి వరద బాధితుల కోసం ప్రత్యేక బాధ్యతను నెత్తిన వేసుకొని సుమారు ఐదువేల మందికి పైబడి బాధితులకు అన్న పానీయాలు దగ్గరుండి సిద్ధం చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సందర్భంగా సోమవారం ఐదువేల మంది వరద బాధితులకు అన్న పానీయాలు రాజమహేంద్రవరం నుండి తీసుకువెళ్లి వారి చేతుల మీదుగా అందజేశారు. మంగళవారం విజయవాడ కనకదుర్గమ్మ సత్రంలో మరో 5 వేల మందికి భోజన వసతి సిద్ధం చేసి పంపిణీ చేశారు. వరద బాధితులకు ప్రభుత్వం అందిస్తున్న సహాయ చర్యలను పర్యవేక్షించేందుకుగాను విజయవాడ ఐదో వార్డ్ మైత్రినగర్, జయప్రకాష్ నగర్, సున్నంబట్టీలు, క్రీస్తు రాజుపురం, గంగిరెద్దుల దెబ్బ తదితర ప్రాంతాలు బత్తులకు బాధ్యతలు అప్పగించారు. బత్తులతో పాటు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ మాత్యులు ఆనం రామ నారాయణరెడ్డి, రాష్ట్ర పర్యాటక సాంస్కృతికశాఖ మాత్యులు కందుల దుర్గేష్, ప్రత్యేక ఐఏఎస్ అధికారి అనిల్ సింగల్ వరద బాధితులకు భరోసాగా నిలుస్తూ బాధ్యతలకు బాధ్యతగా సహాయక కార్యక్రమాలు అందజేస్తున్నారు. బత్తుల ఆధ్వర్యంలో పలువురు జనసేన నాయకులు, తెదేపా,భాజపా నాయకులు వరద బాధ్యత సహచరులు ముమ్మరంగా పాల్గొంటున్నారు.

## ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గొడుగులు పంపిణీ



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** అమలాపురం పట్టణం 9వార్డ్ జనసేన నాయకు లు ఝాన్సీ లక్ష్మి భాయి పురపాలక ప్రాథమిక పాఠశాలవిద్యార్థులకు గొడుగులు అందచేశారు. జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి కోణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ కానుకగాజనసేన కౌన్సిలర్ గొలకోటి విజయలక్ష్మి-వాసు ఆధ్వర్యంలో మంగళ వారం నాడు విద్యార్థులకుపవన్ కళ్యాణ్ ఫొటో ఉన్న జనసేన గొడుగులు, చాక్ లెట్లు, బిస్కట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమం లోజనసేన నాయకులు నల్లా సత్తిబాబు, నల్లా చైతన్య, ముత్యా ల సత్తిబాబు, మేకల బాబాజీ కారెం వెంకటేశ్వరావు, నల్లా చిన్ని, నల్లా అప్పాజీ, నల్లా అవినాష్, ప్రధానోపాధ్యాయులు ఎమ్ ఎస్ ఎన్ మూర్తి, ఉపాధ్యాయులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## నల్లా పవన్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ బి అర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం బి జె పి నాయకుడు నల్లా పవన్ పుట్టినరోజు సందర్భంగా అమలా పురం కిరాణా వర్తక సంగ సభ్యులు పవన్ పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో తటవర్తి సూర్యనారాయణ కుప్పాల రామకృష్ణ రావూరి దొరబాబు తుమ్మలపల్లి పుల్లేశ్వరావు నల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## జగన్‌ని కలిసిన మాజీ ఎంపీ
# మార్గాని భరత్ రామ్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** విజయవాడలో మంగళవారం ఉదయం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి సమావేశానికి హాజరైన సందర్భంగా మాజీ పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్,కానుభోయిన సాగర్ కలిశారు.

## పాలస్తీనాపై ఇజ్రాయిల్
# యుద్ధోన్మాదానికి నిరసన



**గుంటూరు, విశ్వం వాయిస్ న్యూస్:** పాలస్తీనాపై సంవత్సర కాలంగా ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధోన్మాద దాడులను వ్యతిరేకంచాలని, అమెరికా సామ్రాజ్యవాద విధానాలను విడనాడాలని, ప్రపంచ శాంతి వర్ధిల్లాలని గుంటూరు శంకర్‌విలాస్ సెంటర్‌లో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. 'యుద్ధాలు వద్దు-ప్రపంచ శాంతి కావాలి' అనే నినాదంతో కార్మికవర్గం అంతా పాలస్తీనాకు సంఘీభావం తెలియచేయాలని ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య (డబ్ల్యుఎఫ్‌టియు) పిలుపులో భాగంగా సిఐటియు నగర పశ్చిమ ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు అధ్యక్షతన కార్యక్ర మం జరిగింది. వక్తలు మాట్లాడుతూ ఇజ్రాయిల్ అమెరికా అండతో పాలస్తీనాపై యుద్ధం చేస్తూ వేలాది మంది పిల్లలు, మహిళలు, ప్రజల ప్రాణాలు బలిగొంటుందని విమర్శించారు. యుద్ధాల వల్ల ఆఒక్క దేశ ప్రజలే కాకుండా ప్రపంచంలోని కార్మికులు, పేదలు, ప్రజలు అందరూ ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అమెరికా తన సామ్రాజ్యవాద అహంతో ఇజ్రాయిల్ కు ఆయుధాలను అమ్ముతూ పాలస్తీనాపై యుద్ధాన్ని పెంచు తోందని విమర్శించారు. ఈ విషయంలో భారతదేశ విదేశాంగ విధానానికి వ్యతిరేకంగా ప్రధాని నరేంద్రమోడీ వ్యవహరిస్తు న్నారని, అమెరికా అండతో ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని వ్యతిరేకించకపోవటం అన్యాయమని అన్నారు. శరణార్థి శిబిరాలు, ఆసుపత్రులు లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ప్రజాస్వామికవాదులు అందరూ ఖండిరచాలని పిలుపునిచ్చారు. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి, మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు టి.వెంకటేశ్వర్లు, మధ్య తరగతి ఉద్యోగుల కన్వీనింగ్ కమిటి కన్వీనర్ వివికె సురేష్, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు సంఘం రాష్ట్ర నాయకులు కె.అనురాధ, పాలిటెక్నిక్ కాంట్రాక్ట్ అధ్యాపకుల యూనియన్ నాయకులు ఆర్.స్వాతి మాట్లాడారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు డి.లక్ష్మీనారాయణ, ఎల్ఐసి నాయకులు సిహెచ్. రాజేశ్వరరావు, సిఐటియు నగర నాయకులు షేక్.మస్తాన్‌వలి, ఆది నికల్సన్ పాల్గొన్నారు.

## దొంగల ముఠా అరెస్ట్ .. 6,47,000లు విలువ గల
# చోరీ సొత్తు రికవరి



**గన్నవరం, విశ్వం వాయిస్ న్యూస్:** దారి దోపిడీలకు పాల్పడే దొంగల ముఠాను గన్నవరం పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 6,47,000లు విలువగల చోరీ సొత్తు, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే.కృష్ణా జిల్లాలోని గన్నవరం మండలంలో గల ముస్తాబాద్ గ్రామ ఆంధ్రజ్యోతి రోడ్డులో దారి దోపిడీ సంఘటన కలకలం రేపింది. దీంతో స్థానికుల ఫిర్యాదు మేరకు కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు ఆదేశాల మేరకు గన్నవరం పోలీసులు బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా నిందితులను బిబి గూడెం ఫ్లైఓవర్ అండర్‌పాస్ వద్ద సోమవారం అదుపులోకి తీసుకున్నారు.ముద్దాయిల వద్ద నుండి బంగారు వస్తువులు, వెండి వస్తువులు, మొబైల్ ఫోన్లు, మోటార్ సైకిల్ , ఎటిఎం కార్డులను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు పాలపర్తి వెంకన్న-జక్కంపూడి, నల్లంద సురేష్-జక్కంపూడి కాలనీ, నక్క గోపిరాజు-కుమ్మరిపాలెం, దేవరకొండ దావీదు-జక్కంపూడి కాలనీ, పసుపురెడ్డి దుర్గాప్రసాద్-జక్కంపూడి కాలనీ గా గుర్తించారు. సదరు ముద్దాయిలు గన్నవరం పోలీస్ స్టేషన్ నందు 3 కేసుల్లోను, ఎన్టీఆర్ జిల్లా నున్న పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ తరహా 2 నేరాలకు పాల్పడినట్లుగా విచారణలో గుర్తించామని పోలీసులు తెలిపారు. ఈ కేసులను చాకచక్యంగా చేధించడంలో అత్యంత ప్రతిభ కనబరిచిన గన్నవరం పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఉన్నతా అధికారులు అభినందించారు.

## అణగారిన వర్గాల నిరుపేదలకు
# అందుబాటులో సేవలు అందించడమే నా లక్ష్యం..

**- ఆల్ ఇండియా షెడ్యూల్ క్యాస్ట్ ప్రొటెక్షన్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఖండవిల్లి లక్ష్మీ**



**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం దివాన్ చెరువుకి చెందిన ఖండ వల్లి లక్ష్మీని ఆల్ ఇండియా షెడ్యూల్ క్యాస్ట్ ప్రొటెక్షన్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైస్ ప్రెసిడెం ట్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం జిల్లా కు చెందిన ఎస్సీ సెల్ మహిళా నాయకులు, మహిళా శక్తి సంఘాలకు చెందిన పలువురు ఖండవిల్లి లక్ష్మికి పూలమాలలు. పుష్పగుచ్చాలు,సాలువలతో తమ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఖండవల్లి లక్ష్మీ మీడియాతో మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడానికి సిఫారసు చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ మాముడురి వరప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రస్తుతం తూర్పు గోదావరి ఎస్సీ సెల్ కార్యదర్శిగా మరియు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చైర్మన్ గా బాధ్యతలతో పాటు ఆల్ ఇండియా షెడ్యూల్ క్యాస్ట్ ప్రొటెక్షన్ సొసైటీ ఆంధ్ర రాష్ట్ర ఉమెన్స్ వింగ్ వైస్ ప్రెసిడెంట్గా బాధ్యతలు చేపడతానని ఆమె అన్నారు ఎస్సీ ఎస్టీ కులాలకు అండగా ఉండి వారి అభ్యున్నతికి కృషి చేస్తామని అన్నారు. తన రాజకీయ గురువు, మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్‌కు లక్ష్మీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, టిడిపి ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి తనకు అన్ని విధాల తోడ్పాటు అందిస్తున్నారని వారికి తన ధన్యవాదాలు తెలియజేశారు. కష్టంలో ఉన్న ప్రతి నిరుపేదలను ఎస్సీ ఎస్టీ కులాలకు చెందిన వారిని ఆదుకోవడంలో ముందు ఉంటానని ఈ సందర్భంగా ఖండవిల్లి లక్ష్మి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ నాయకులు, మహిళా సంఘాలు నాయకులు పుట్ట దేవికుమారి,పూజా మాధురి,ఏనుగుపల్లి లక్ష్మీ,కందుల శశికళ, చిర్రా లక్ష్మీ, ఖండవిల్లి దేవి, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పద్ధతులకు
# పొలంబడి శిక్షణా కార్యక్రమం

**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతా రామరాజు జిల్లా చింతూరు మండలం కుమ్మూరు గ్రామం లోని వరి పొలాల పరిశీలన అనంతరం కుమ్మురు గ్రామ పంచాయతీ ఆఫీస్ నందు రైతుల కు సమగ్ర పోషక యాజమాన్యం పై పొలంబడి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం ఈ కార్యక్రమం లో చింతూరు మండల వ్యవ సాయ అధికారి దేవరకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం వరి పైరు 20 నుంచి 25 రోజుల దశల్లో ఉన్నట్లు గుర్తించడం జరిగింది. ఈ సమయంలో రైతులు కలుపు మందులు చల్లకుం డా ఎరువు ఏమైనా వేయదల్చుకున్నట్లయితే ఎరువుని వేసి మనుషులతో కలుపు తీయించుకోవాలి అని సమగ్ర ఎరువుల యాజమాన్యంలో మనకి దగ్గరలో ఉన్న గ్లైరిసీరియా అనే చెట్టు యొక్క చిరు కొమ్మలను కత్తిరించి పొలంలో వేసుకున్నట్లయితే నత్రజని పోషకం పైర్‌కి అందుతుందని తెలిపారు అలాగే ఎకరానికి ఒక 100 కేజీల నాణ్యం గల వేప పిండిని వరి పొలంలో వేసుకున్నట్లయితే మనకి నత్రజని భాస్వరం పొటాష్ పోషకాలతో పాటుగా సూక్ష్మ పోషకాలు అందుబాటులోనికి వస్తాయి అవసరాన్ని బట్టి వరి పైరు పై సూక్ష్మధాతు లోపాలు జింక్ ఐరన్ కనిపించిన ఎడల ఐదు నుంచి వారం రోజుల వ్యవధిలో ఫార్ములా ఫోర్ అనే సూక్ష్మ పోషకాల మందుని పైరు తడిచే విధంగా పిచికారి చేయాలి పొలం వద్దే జీవామృతం తయారు చేసుకొని ప్రతి వారం రోజులకు ఒకసారి వరి పైరుకి వర్షం పడిన సమయంలో పొలంలో వదలాలి తద్వారా భూమిలో ఉండే పోషకాలు అన్నీ కరిగి మొక్కకి అందుబాటులోనికి తీసుకువస్తాయి ఈ కార్యక్రమంలో సొసైటీ ఫర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ గణేష్ గారు కమ్యూనిటీ ఆర్గనైజర్స్ సురేష్ వీరబాబు గ్రామ వ్యవసాయ సహాయకులు ముఖేష్ రవితేజ ప్రకృతి వ్యవసాయం నుంచి దుమ్మిరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



# తక్షణమే పరిష్కారం చేస్తాం..

**- వర్షం ముంపు నీరు బయటకు పోయే మార్గం ఏర్పాటు చేస్తాం**
**- ఓఎన్జిసి అధికారులు టుడు, రాజేష్**





**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఇటీవల ఏర్పడిన తుఫాన్ కారణంగా ఇటీవల కురిసిన వర్షాలకు ఓడలరేవు గ్రామం అటు కొబ్బరి తోటలు, ఇల్లు, ఆక్వా చెరువులు,నీట మునిగి ముంపు నీరు బయటకు వెళ్ళేది మార్గం లేకపోవడంతో వర్షపు నీరు ఎటు దిగక నిల్వ ఉండిపోయి గ్రామస్తులు ఆందోళన చెందడంతో ఓఎన్జిసి అధికారులకు సమాచా రం అందించడంతో మంగళవారం ఓడలరేవు గ్రామాన్ని ఓఎన్జిసి అధికారులు గ్రామ సర్పంచ్ భర్త మల్లాడి ఉమామహేశ్వరరావు ప్రజలతో కలిసి ఓడలరేవు గ్రామాన్ని వర్షపు నీరు ఉన్న ప్రదేశాలను గుర్తించారు. వర్షపు నీరు బయటకు పోయే మార్గాలు జెసిబి తో తవ్వకాలు చేసి,వర్షపు ముంపు నీరు బయటకు తొలగించేందుకు చర్యలు కోసం సివిల్ ఇంజనీర్ ఓడలరేవు బుధవారం రానున్నారు. వర్షపు నీరు తొలగించడానికి ఎస్టిమేట్లు వేసి నిధులు మంజూరుకు ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళతాము అని తొందరలోనే తాత్కాలిక పరిష్కారం



చేయిస్తామని ఓఎన్జిసి అధికారులు రాజేష్, టుడు తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లాడి ఉమామహేశ్వర రావు, చోళ్లంగి రాధా కృష్ణ, బడుగు సత్యనారాయణ, సురేష్ రాజు, కలిగితి సత్యనారాయణ, పోతుల మురళి, తాడి కమలానాభం, తారడి బుజ్జి, తాడి సుబ్రహ్మణ్యం, పరమట సురేష్, తాడి రమణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆస్పత్రి రోగులను పరామర్శించిన
# ఎమ్మెల్యే సత్యప్రభ



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రం రౌతులపూడిలోని రెడ్డి నారాయణ మూర్తి ప్రజా వైద్యశాల (సామాజిక ఆరోగ్య కేంద్రం)ను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మంగళవారం సందర్శించారు. ఆసుపత్రిలో వివిధ వార్డులలో వైద్యం పొందుతున్న రోగులను ఆమె పరామర్శించారు. అధిక శాతం మంది రోగులు అతిసారా (డయేరియా), వైరల్ ఫీవర్ వంటి లక్షణాలతో బాధ పడుతూ ఉన్నారని అక్కడ వైద్య బృందం ఎమ్మెల్యేకు తెలిపారు. ఆస్పత్రి పరుపులపై ఇద్దరు, ముగ్గురు రోగులు ఉన్న పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే ఆ విషయమై వైద్య బృందాన్ని వివరణ కోరారు. ఈ ఆస్పత్రికి అదనపు భవనాన్ని నిర్మించారనీ, దానికి సంబంధించిన బిల్లులను గత ప్రభుత్వం కాంట్రాక్టర్లకు చెల్లించ నందున ఇ నూతన భవనానికి తాళాలు వేసిన సంగతిని వైద్య బృందం ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే ఆసుపత్రి పరిస్థితి, జరిగిన ఘటనను జిల్లా అధికారుల దృష్టికి తీసుకొని వెళ్తాను అన్నారు. సిబ్బంది అందరూ బాధ్యతగా విధులను నిర్వర్తించాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వైద్య బృందాన్ని ఆదేశించారు. వార్డుల్లోని రోగులు అందరికీ పండ్లు, రొట్టెలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఎమ్.ఎల్.ఏ. వెంట ఎన్.డి.ఏ. శ్రేణులు పాల్గొన్నారు.

## విజయవాడ వరద బాధితులకు
# ఆహార పొట్లాలు




**ఏలూరు, విశ్వం వాయిస్ న్యూస్:**

ఏలూరు జిల్లా నుంచి ఎన్‌టిఆర్ జిల్లాకు వరద సహాయ చర్యలు కొనసాగుతున్నాయి. మంగళవారం తెల్లవారుజ్ఞామున ఏలూరులో గోకుల్ కల్యాణమండపం, పత్తేబాదలోని కేటరింగ్ సెంటర్లలో అల్పాహారం తయారీ ప్యాకింగ్ పనులను, ఆహార నాణ్యతలను కలెక్టర్ పరిశీలించారు. మంగళవారం మరో 1.60 లక్షల ఆహార పొట్లాలను ఎన్‌టిఆర్ జిల్లాకు పంపించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు 1.25 లక్షల ఫుడ్ ప్యాకెట్లు, లక్ష పాల ప్యాకెట్లు, లక్ష బిస్కట్ ప్యాకెట్లు, 30 వేల బ్రెడ్ ప్యాకెట్లు, 50 కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలు పంపించారు. మంగళవారం ఉదయం అల్పాహారం ప్యాకెట్లను, ప్రత్యేక వాహనాల్లో పంపించారు. మధ్యాహ్నానికి, సాయంత్రానికి అవసరమైన భోజన ప్యాకెట్లు కూడా రెడీ చేసి విజయవాడకు పంపించారు. నూజివీడు, ఆగిరిపల్లి, జంగారెడ్డిగూడెం నుంచి ఆహార ప్యాకెట్లను పంపించారు. నూజివీడు డివిజన్ నుంచి%ొ%నూజివీడు : ఆర్‌డిఒ వై.భవానిశంకరి ఆధ్వర్యంలో నూజివీడు డివిజన్ నుంచి మంగళవారం 15 వేల ఆహార ప్యాకెట్లు పంపించారు. వాటిని విజయవాడ తీసుకువెళ్లే సంబంధిత వాహనాన్ని ఆర్‌డిఒ జెండా ఊపి ప్రారంభించారు. ఏలూరు సిటీ : ఏలూరు ఎంఎల్‌ఎ బడేటి చంటి, మేయర్ షేక్ నూర్జహాన్ సూచనలతో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం 20 వేల మందికి సరిపడా టిఫిన్, మధ్యాహ్నం పది వేల మందికి భోజనాలు, ఐదు వేల పాల ప్యాకెట్లు పంపించామని నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, కమిషనర్ భానుప్రతాప్ తెలిపారు. స్వచ్ఛందసంస్థలు, దాతృత్వం కలిగిన వారు ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందించాలని కోరారు. ఆగిరిపల్లి : ఆగిరిపల్లి తహశీల్దార్ పిఎన్‌వి.ప్రసాద్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది సహకారంతో ఐదు వేల ఆహార ప్యాకెట్లను మంగళవారం ప్రత్యేక బస్సు ద్వారా తరలించారు. స్థానిక మక్కా మసీదు నందు ముస్లిం సోదరులు వరద బాధితుల కోసం పులిహోర ప్యాకెట్లు తయారు చేసి తరలించారు.కలిదిండి : జనసేన సెంట్రల్ ఆంధ్ర జోన్ కో-కన్వీనర్ నల్లగోపుల చలపతిరావు ఆధ్వర్యంలో మండలంలోని సానారుద్రవరం నుంచి రెండు వేల మందికి సరిపడా ఆహారాన్ని వండించి తరలించారు. ఆంధ్రా తెలంగాణా రాధా-రంగా మిత్ర మండలి అధ్యక్షులు కాళ్లపాలెం బుజ్జి, చిట్టూరి రవీంద్ర, చిరంజీవి యువత మండలాధ్యక్షులు జడ్డు సుబ్రహ్మణ్యం, సర్పంచి నున్న నాగేశ్వరమ్మ రామచంద్రరావు పాల్గొన్నారు. మండలంలోని కొండంగి గ్రామ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో పులిహోర ప్యాకెట్లు, పెరుగు, మజ్జిగ, వాటర్ బాటిల్స్, బిస్కెట్ ప్యాకెట్లను పంపించారు.

# వరదల వల్ల వరదతో విజయవాడ,గుంటూరు నగరాలు ముంపు

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** అధిక వర్షాలు కురవడంతో వరద పెరిగి విజయవాడ ముంపుకు గురికావడంతో తీవ్ర అవస్థలు పడుతున్న వరద బాధితులకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కిట్లను పంపించడం జరిగింది. రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద లోడ్ లారీను సత్యానందరావు జెండా ఊపి సాగనంపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వర్షాలతో వల్ల వరదతో విజయవాడ,గుంటూరు నగరాలు ముంపు బారినపడటం బాధాకరం అని అన్నారు.వారిని ఆదుకోవడం కోసం కూటమి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బాధితులకు అండగా ఉంటూ వారి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు.త్వరగా వరద ప్రభావం తగ్గి సాధారణ స్థితికి రావాలని కోరుకుంటున్నామని అన్నారు.అన్ని సహాయక చర్యలు చేపడుతున్న కూటమి ప్రభుత్వానికి చేదోడు వాదోడుగా ఉండటానికి తమ వంతు సాయంగా కొత్తపేట తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 75 వేల టూత్ బ్రష్ లను,13 వేల హ్యాండ్ వాష్ ల లోడ్ ను లారీలో మంగళగిరి పార్టీ కార్యాలయానికి పంపడం జరిగిందని సత్యానందరావు తెలిపారు.ఇదే విధంగా తమ వంతు సాయంగా అందరూ విజయవాడ వరద బాధితులకు సహాయం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ,చిలువూరి సతీష్ రాజు,గుత్తుల పట్టాభిరామ్,కంఠంశెట్టి శ్రీనివాస్,జక్కంపూడి వెంకటస్వామి,చీకురమిల్లి లవరాజు,కాసా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ వరద బాధితుల సహాయార్థం కిట్లను పంపిన ఎమ్మెల్యే సత్యానందరావు





## అఖిల్ నెక్ట్స్.. అసలు ఏం జరుగుతోంది?

అక్కినేని యువ హీరో అఖిల్ చివరిగా ఏజెంట్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. దీని తర్వాత నెక్ట్స్ ప్రాజెక్ట్ కి సంబంధించి ఇప్పటి వరకు ఎలాంటి అప్డేట్ రాలేదు. యూవీ క్రియేషన్స్ లో పీరియాడిక్ జోనర్ మూవీ ధీర కోసం అఖిల్ సిద్ధం అవుతున్నాడనే ప్రచారం చాలా కాలంగా నడుస్తోంది. భారీ బడ్జెట్ తో తెరకెక్కనున్న ఈ సినిమాలో వారియర్ గా అఖిల్ కనిపిస్తాడని ప్రచారం నడిచింది. ఈ క్యారెక్టర్ కోసం ఫుల్ గా గెడ్డం కూడా పెంచాడు. అయితే ఎందుకనో ఈ సినిమాకి సంబందించిన ఎలాంటి అఫీషియల్ ప్రకటన ఇప్పటి వరకు రాలేదు. ప్రస్తుతం యూవీ క్రియేషన్స్ కంగువా సినిమాతో పాటు మెగాస్టార్ చిరంజీవితో విశ్వంభర చేస్తున్నారు. ఈ సినిమాలని భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఈ కారణంగానే అఖిల్ తో అనుకుంటున్న ప్రాజెక్ట్ హోల్డ్ లో పడిందనే మాట వినిపిస్తోంది. అలాగే స్క్రిప్ట్ పక్కాగా రెడీ చేయడానికి సమయం పడుతుందంట. ఈ సినిమా కోసమే అఖిల్ గెడ్డం పెంచాడు. ఇదిలా ఉంటే వినరో భాగ్యము విష్ణు కథ దర్శకుడు మురళీకృష్ణ అన్నపూర్ణ స్టూడియోస్ లో ఒక కథ చెప్పాడంట. ఈ స్టోరీ నాగార్జున, అమల, సుప్రియకి బాగా నచ్చిందంట. ఈ సినిమా ప్రీప్రొడక్షన్ వర్క్ కూడా ఇప్పటికే స్టార్ట్ చేశారని టాక్. లెనిన్ టైటిల్ తో రాయలసీమ బ్యాక్ డ్రాప్ లో యాక్షన్ కథాంశంతో ఈ సినిమా ఉండబోతోందంట. అయితే ఇప్పుడు ఈ సినిమాని కంప్లీట్ చేయాలనే నిర్ణయానికి అఖిల్ వచ్చారంట. అలా అయితే ఇన్ని రోజులు ధీర సినిమా కోసం అఖిల్ పెంచిన గెడ్డం పరిస్థితి ఏంటనేది ఇప్పుడు ప్రశ్నగా మారింది. ఒక వేళ లెనిన్ సినిమాలోని క్యారెక్టర్ ని గెడ్డంతో డిఫరెంట్ గా ప్రెజెంట్ చేసే ప్రయత్నం ఏమైనా చేస్తారా లేదంటే కొత్త లుక్ ని ట్రై చేస్తారా అనేది తెలియాల్సి ఉంది. ఏది ఏమైనా అఖిల్ చేయబోయే నెక్ట్స్ ప్రాజెక్ట్ పైన ఇప్పుడు సర్వత్రా ఆసక్తి నెలకొని ఉంది. అక్కినేని ఫ్యాన్స్ కూడా అఖిల్ సినిమా కోసం వెయిట్ చేస్తున్నారు. ఓ వైపు అక్కినేని నాగార్జున కుభేర, కూలీ లాంటి పాన్ ఇండియా సినిమాలలో భాగం అవుతూ బ్యాక్ టూ బ్యాక్ మూవీస్ చేసుకుంటూ వెళు_న్నారు. నాగ చైతన్య తండేల్ తో బిజీగా ఉన్నాడు. ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. ఇక అఖిల్ కూడా పాన్ ఇండియా సినిమాతో ఈ సారి పవర్ ఫుల్ మూవీతో ప్రేక్షకుల ముందుకి వస్తే చూడాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

సినీ వాయిస్ CINEMA

## జివ్వుమనిపించేలా జాకీ !



శ్రీలంక హాట్ బ్యూటీ జాక్వెలిన్ పెర్నాండేజ్ వైరల్ సెన్సేషన్స్ గురించి చెప్పాల్సిన పనిలేదు. జాకీ ఎప్పుడు ఇన్ స్టాకి ఎక్కినా కుర్రాళ్ల మతులు చెడాల్సిందే. అందంతో అగ్గి రాజేయాల్సిందే. డిజైనర్ దుస్తుల్లో సొగసరి మెరుపుల సంచలనాలు కొనసాగాల్సిందే. ఆన్ ది స్క్రీన్ అయినా..ఆఫ్ ది స్క్రీన్ అయినా జాకీ హాట్ దెబ్బకి యువత విలవిలలాడిల్సిందే. జాకీ మైకంలో పడిన తర్వాత తప్పక ఈదాల్సిందే. ఆ స్థాయిలో ఫేమస్ అయింది కాబట్టే జాకీ పేరెత్తితే ఓ వైబ్ క్రియేట్ అవుతుంది. కేవలం వారసత్వ పరిశ్రమలో తనను తాను నిలబెట్టుకునేందుకే జాకీ ఇలాంటి సాహసాలకు ఎప్పటికప్పుడు పూనుకుంటుంది. ఫ్యాన్స్ లో తనకు ఏమాత్రం క్రేజు తగ్గకుండా జాగ్రత్త పడుతుంది. తాజాగా అమ్మడు మరో హాట్ ఫోటోతో నెట్టింట్లోకి వచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా నడుం లోతు నీటిలో అందాల జాకీని హైలైట్ చేసింది. వైట్ కలర్ లో దుస్తుల్లో జాకీ స్కిన్ షో ఆద్యంతం హైలైట్ అవుతుంది. రెండు కళ్లు మూసుకుని తడిచిన కురులను అలా పైకి లేపుతూ పేంపర్ చేస్తోంది. ఈ ఫోటోని ఉద్దేశించి ఓ క్యాప్షన్ వైరల్ అవుతుంది. %-% నీటిలో ఓ మత్స్యకన్యలా తేలుతుంది. అలల మధ్య మెరుస్తున్న ఆమె అందం అద్భుతం%-% అంటూ కొన్ని రకాల రొమాంటిక్ ఎమోజీలను పోస్ట్ చేసారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. జాకీ అభిమనులు తమదైన శైలిలో కామెంట్ల గుప్పిస్తున్నారు. ఇక అమ్మడి కెరీర్ సంగతి తెలిసిందే. మనీలాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కున్న కొత్త లో కెరీర్ పై కొంత ప్రభావం పడింది. కొన్ని ప్రాజెక్ట్ లనుంచి వైదలగాల్సి వచ్చింది.



## ప్రభాస్ 'స్పిరిట్' కొత్త అప్‌డేట్స్!

ప్రభాస్ సలార్, కల్కి 2898 ఏడి సినిమాలతో బ్లాక్ బస్టర్ విజయాలను సొంతం చేసుకున్నాడు. వరుసగా రికార్డ్ స్థాయి వసూళ్లు సాధించిన ప్రభాస్ తదుపరి సినిమాలపై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. రాజాసాబ్, ఫౌజీ, కల్కి 2, సలార్ 2 సినిమాలు ఇప్పటికే లైన్ లో ఉన్నాయి. అవే కాకుండా అర్జున్ రెడ్డి, యానిమల్ సినిమాల దర్శకుడు సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో స్పిరిట్ చేసేందుకు ప్రభాస్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఇప్పటికే ఆ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ ప్రారంభం అయ్యింది. ఈ ఏడాది చివరి వరకు స్క్రిప్ట్ వర్క్ పూర్తి చేస్తానంటూ దర్శకుడు సందీప్ రెడ్డి వంగ గతంలో ప్రకటించాడు. స్పిరిట్‌లో ప్రభాస్ ఎలా ఉంటాడు, ఎలాంటి నేపథ్యంలో సినిమా ఉంటుంది అనే ఆసక్తి అందరిలోనూ ఉంది. ఇప్పటికే సినిమా గురించి పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. తాజాగా మరో రెండు ఆసక్తికర అప్డేట్స్ ప్రచారం జరుగుతున్నాయి. సినిమాలో ప్రభాస్ ను రెండు విభిన్నమైన పాత్రల్లో చూడబోతున్నామట. ఒక పాత్ర మరీ వైల్డ్ ఎలిమెంట్స్ తో కూడి ఉంటుందని, ఒక పాత్ర సాఫ్ట్ గా ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. ఇక మరో ఆసక్తికర విషయం ఏంటంటే ఈ సినిమా మాఫియా నేపథ్యంలో సాగబోతుందట. కథ లో ప్రభాస్ పాత్ర గతంలో ఎప్పుడూ చూడనటువంటి మాఫియా డాన్ గా కనిపించబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. సందీప్ రెడ్డి వంగ సినిమా అనగానే వైల్డ్ ఎలిమెంట్స్ ఇంకా రొమాన్స్ ఎక్కువ అనే విషయాలు గుర్తుకు వస్తాయి. స్పిరిట్ సినిమాలోనూ ప్రభాస్ ఫ్యాన్స్ ని సర్‌ప్రైజ్ చేసే విధంగా వైల్డ్ యాక్షన్ సన్నివేశాలు ఇంకా రొమాంటిక్ సన్నివేశాలు ఉండబోతున్నాయి అంటూ ఇప్పటికే ప్రభాస్ సన్నిహితులు చెబుతున్నారు. సందీప్ రెడ్డి వంగ గతంలో ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ స్పిరిట్ సినిమా తనకు చాలా స్పెషల్, తప్పకుండా ప్రభాస్ ఫ్యాన్స్ తో పాటు ప్రతి ఒక్కరు కూడా మెచ్చే విధంగా తీయాలని భావిస్తున్నట్లు చెప్పుకొచ్చాడు.


క్రీడా వాయిస్

## అక్టోబర్ 18 నుంచి ప్రొ కబడ్డీ

PKL

ప్రొ కబడ్డీ లీగ్(పికెఎల్) సీజన్-11 షెడ్యూల్ వచ్చేసింది. ఇటీవల ప్రొ కబడ్డీ వేలం ముగియడంతో నిర్వాహకులు 2024 సీజన్ షెడ్యూల్‌ను విడుదల చేశారు. పికెఎల్ 11వ సీజన్ అక్టోబర్ 18 నుంచి ప్రారంభం కానుంది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగే ప్రొ కబడ్డీ ఈ సీజన్ ప్రారంభం కానుంది. ఈ టోర్నీని ఈసారి మూడు నగరాల్లో నిర్వహించనున్నట్లు లీగ్ కమిషనర్ అనుపమ్ గోస్వామి మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించాడు. హైదరాబాద్ వేదకగా తొలుత పోటీలు జరుగనున్నాయి. అనంతరం నవంబర్ 10నుంచి నోయిడా ఇండోర్ స్టేడియంలో, డిసెంబర్ 3నుంచి పూణెలో పికెఎల్ హంగామా మొదలవ్వనుంది. అక్కడి బలెవడి బ్యాడ్మింటన్ స్టేడియంలో కబడ్డీ.. కబడ్డీ ముగియనుంది. సీజన్-1 ప్రొ కబడ్డీ లీగ్ చరిత్రలో తొలిసారి మూడే వేదికల్లో జరగడం ఇదే ప్రథమం. ఈసారి కూడా 12 జట్లు టైటిల్ కోసం పోటీ పడనున్నాయి. పదో సీజన్ విజేత పుణెరి పల్టన్ డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగనుంది.

## క్వార్టర్స్‌కు సిన్నర్, డి-మినర్



యుఎస్ ఓపెన్ పురుషుల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లోకి టాప్‌సీడ్, ఇటలీకి చెందిన జెన్నిక్ సిన్నర్ ప్రవేశించాడు. మంగళవారం జరిగిన ప్రి క్వార్టర్‌ఫైనల్లో సిన్నర్ 7-6(7-3), 7-6(7-5), 6-1తో 14వ సీడ్, అమెరికాకు చెందిన టామీ పాల్‌ను చిత్తుచేశాడు. తొలి రెండు సెట్‌లను టై బ్రేక్‌లో చేజిక్కించుకున్న సిన్నర్.. మూడో సెట్‌లో ప్రత్యర్థిపై సునాయాసంగా గెలుపొందాడు. మరో ప్రి క్వార్టర్స్‌లో ఆస్ట్రేలియాకు చెందిన 10వ సీడ్ డి-మినర్ 6-0, 3-6, 6-3, 7-5తో తన దేశానికే చెందిన థాంప్సన్‌ను ఓడించాడు. ఇక మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లోకి టాప్‌సీడ్, పోలండ్‌కు చెందిన ఇగా స్వైటెక్, 22వ సీడ్, బ్రెజిల్‌కు చెందిన హడ్డాడ్ మలా కూడా ప్రవేశించారు. మంగళవారం జరిగిన ప్రి క్వార్టర్‌ఫైనల్లో స్వైటెక్ 6-4, 6-1తో 16వ సీడ్, రష్యాకు చెందిన సంసునోవాను చిత్తుచేయగా.. హడ్డాడ్ 6-3, 3-6, 6-3తో అన్‌సీడెడ్, మాజీ ప్రపంచ నంబర్‌వన్ క్రీడాకారిణి, డెన్మార్క్‌కు చెందిన వాజ్నియాకీను ఓడించింది.

## చరిత్ర సృష్టించిన బంగ్లాదేశ్




టెస్టు క్రికెట్‌లో బంగ్లాదేశ్ చరిత్ర సృష్టించింది. పాకిస్థాన్‌తో రెండు టెస్టుల సిరీస్‌ను 2-0తో క్లీన్‌స్వీప్ చేసి ఈ రికార్డును సాధించింది. టెస్టుల్లో పాక్‌పై బంగ్లాదేశ్ సిరీస్ గెలవడం, క్లీన్ స్వీప్ చేయడం ఇదే మొదటిసారి. రావల్పిండి వేదికగా జరిగిన రెండో టెస్టులో బంగ్లాదేశ్ 6వికెట్ల తేడాతో విజయం సాధించింది. 185 పరుగుల లక్ష్యఛేదనలో ఓవర్ నైట్ స్కోరు 42 పరుగులతో మంగళవారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన బంగ్లాదేశ్ 56ఓవర్లలో 4వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. ఓపెనర్లు జకీర్ హసన్(40), షాద్మాన్ ఇస్లామ్(24), నజ్ముల్ హొస్సేన్ శాంటో(38), మోమినుల్ హక్(34), ముష్ఫీకర్ రహీమ్(22నాటౌట్), షకీబ్ అల్ హసన్ (21నాటౌట్) రాణించారు. పాక్ బౌలర్లలో మీర్ హంజా, షాజాద్, అబ్రార్ అహ్మద్, ఆఘా సల్మాన్ తలో వికెట్ పడగొట్టారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ లింటన్ దాస్‌కు, సిరీస్ మెహిదీ హసన్‌కు లభించింది. ఇప్పటి వరకు బంగ్లాదేశ్ విదేశాల్లో రెండు టెస్టు సిరీస్‌లను గెలుచుకున్నది. 2009లో వెస్టిండీస్‌తో, 2021లో జింబాబ్వేతో జరిగిన సిరీస్‌ల్లో విజయం సాధించింది. స్కోర్లు(సంక్షిప్తంగా)% పాకిస్థాన్ 274, 172, బంగ్లాదేశ్ 262, 185/4




## లార్డ్స్‌లో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్

2024-25 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యుటిసి) ఫైనల్ లార్డ్స్‌లో జరగనుంది. లండన్‌లోని లార్డ్స్ స్టేడియం డబ్ల్యూటిసి ఫైనల్‌కు తొలిసారి ఆతిథ్యమివ్వనుంది. ఈ విషయాన్ని అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) మంగళవారం వెల్లడించింది. 2025 జూన్ 11-15 మధ్య డబ్ల్యూటిసి ఫైనల్ జరగనున్నట్లు ఐసిసి తెలిపింది. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు లార్డ్స్ స్టేడియం వేదికవ్వడం ఇది మొదటిసారి. తొలి సీజన్‌లో టీమిండియాను ఓడించిన న్యూజిలాండ్ టెస్టు గదను ముద్దాడింది. 2022-23లో కూడా భారత్ ఫైనల్ చేరినా ఆస్ట్రేలియా చేతిలో ఓడింది. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ 2024-25 సీజన్‌లో టాప్-2లో ఉన్న రెండు జట్లు ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. ప్రస్తుతం టెస్టు చాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో రోహిత్ శర్మ నేతృత్వంలోని భారత జట్టు 68.52 పర్సంటేజ్‌తో అగ్రస్థానంలో ఉండగా.. ఆస్ట్రేలియా 62.50 పర్సంటేజ్‌తో రెండో స్థానంలో ఉంది.

## కాన్వే, అలెన్ ఔట్

### న్యూజిలాండ్ సెంట్రల్ కాంట్రాక్ట్ దక్కని చోటు



న్యూజిలాండ్ క్రికెట్‌లో పెను మార్పులు చోటు చేసుకున్నాయి. సీనియర్లను ప్రక్కనబెట్టి సెలెక్టర్లు ఇద్దరు కొత్త కుర్రాళ్లకు సెంట్రల్ కాంట్రాక్ట్‌లో చోటు కల్పించారు. యువ ఆల్‌రౌండర్లు నాథన్ స్మిత్, జోష్ క్లార్క్‌సన్‌లు తొలిసారి సెంట్రల్ కాంట్రాక్టు దక్కించుకున్నారు. ఓపెనర్ డెవాన్ కాన్వే, ఫిన్ అలెన్ స్థానంలో వీరిని ఎంపిక చేసినట్టు న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు మంగళవారం తెలిపింది. దేశవాళీ క్రికెట్‌లో స్మిత్ 33వికెట్లతో సత్తా చాటాడు. అలాగే 6/36 ఉత్తమ గణాంకాలను నమోదు చేశాడు. వైట్‌బాల్ టోర్నీల్లోనూ మెరిసిన స్మిత్.. ఈ ఏడాది మార్చిలో అతడు న్యూజిలాడ్ క్రికెట్ అవార్డు వేడుకలో 'ప్లేయర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు అందుకున్నాడు. కాంట్రాక్ట్ జాబితా : బ్లండెల్, బ్రాస్‌వెల్, చాప్మన్, క్లార్క్‌సన్, డఫ్ఫీ, హెన్రీ, జేమీసన్, లాథమ్, మిచెల్, నికోలస్, అజాజ్ పటేల్, ఫిలిఫ్స్, రచిన్ రవీంద్ర, సాంట్నర్, సియర్స్, నాథన్ స్మిత్, ఇష్ సోధీ, టిమ్ సౌథీ, యంగ్.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్ CINEMA
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com